శ్రీ జయదేవ కవి కృత

# గీతగోవింద కావ్యము

చిత్ర రచన, వివరణ

డా॥ చిలికాని మురళీకృష్ణారావు



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

శ్రీ జయదేవ కవి కృత

# గీతగోవింద కావ్యము


చిత్ర రచన, వివరణ

**డా॥ చెలికాని మురళీకృష్ణారావు**



ప్రచురణ

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

2008

JAYADEVA KAVIKRTHA GITA GOVIDA KAVYAMU
(Illustration and with text and Telugu translation)

By
Dr. Chelikani Muralikrishna Rao

© All rights reserved

T.T.D. Religious Publications Series No. : 582

T.T.D. First Edition : 2003
Reprint : 2003, 2008

Copies : 2000

Published by
K.V. Ramanachary, I.A.S.
Executive Officer
T.T.D. Devasthanams, Tirupati - 517 502

Vijayavani Printers
Chowdepalle
Ph : 08581 - 256234

# ముందు మాట

గీతగోవింద కావ్యం జయదేవ కవీంద్రుని అపూర్వ సృష్టి. సంస్కృత సాహిత్య సరస్వతికి అమూల్యమైన అలంకారం. శబ్దలాలిత్యం, అర్థ సౌకుమార్యం - ఈ రెండు గుణాలూ అత్యుత్తమంగా, అందంగా సమ్మిళితమయిన రమణీయ కృతి యిది! మధురభక్తిమయమైన ఈ రూపకం క్రీ.శ. 12వ శతాబ్ది ఉత్తరార్ధంలో పూరీ జగన్నాథక్షేత్రంలో ఆవిర్భవించింది.

దివ్య నాయికానాయకులైన రాధాకృష్ణులు యమునాతీర వన ప్రదేశాల్లో ఒకనాటి రేయి విహరించిన తీరు - ఇందలి కథావస్తువు. జయదేవ కవిచంద్రుడు ఈ యితివృత్తాన్ని ఇరువదినాలుగు అష్టపదుల్లో మనోజ్ఞంగా విస్తరించి, ఈ నృత్యరూపకాన్ని రచించాడు. ఇలవేల్పైన పూరీ జగన్నాథస్వామివారికి సమర్పించాడు. ఈ భక్తకవి ఆ స్వామి సన్నిధిలో అష్టపదులను ఆలాపిస్తూవుండగా, ఈయన ధర్మపత్ని పద్మావతి ఆ యా గేయాల్లోని భావాలకు అనుగుణంగా అభినయిస్తూవుండేదట! ఒక్కమాటలో ఈ గీతి కావ్యం భగవంతుణ్ణి ఆరాధించటానికి ఉద్దిష్టమైన రచన.

జయదేవ కవివర్యుణ్ణి, ఆయన రచనను, అందలి అష్టపదుల స్వరూపాన్ని తొలుదొల్త పేర్కొన్న మహనీయుడు మహాకవి తాళ్లపాక అన్నమాచార్యులు. పదకవితా పితామహుడు అన్నమయ్య రచించిన సంకీర్తనలక్షణం (సంస్కృతం) లోని నిర్వచనాన్ని ఆయన మనుమడు చిన తిరుమలాచార్యులు ఇలా తెనిగించాడు :

''ఘనత మీరంగ జయదేవకవివరేణ్యు. డందమైనట్టి గీతగోవిందమందు
అంచితాష్టపదులు పల్కె, నట్ల పదము పరగు నెనిమిది పదములు, పల్లవియును.''

ఇంతేగాక, హరికీర్తనాచార్యుడగు అన్నమయ్య ఒకటి రెండు సంస్కృత సంకీర్తనల్లో ఈ కావ్యవస్తువును భక్తిపూర్వకంగా కొనియాడియున్నాడు. వాటిలో ''రాధామాధవ రతిచరితం, బోధావహం శ్రుతిభూషణం'' అనే సుదీర్ఘమైన శృంగార సంకీర్తనను పలించేవారికి జయదేవుని అష్టపదుల్లోని కమనీయవర్ణనలు మనోనేత్రం ముందు కదలాడుతాయి.


ఇలాంటి నిత్యనూతనమయిన కావ్యంలోని అష్టపదులకు చక్కని వర్ణచిత్రాలను, సరళభాషలో వివరణను సమకూర్చిన సరసులు డా॥ చెలికాని మురళీకృష్ణారావుగారు అభినందనీయులు. అయితే, గీతగోవిందంలో సందర్భానుగుణంగా ఆ యా చోట్ల జయదేవుడు రచించిన అనేక శ్లోకాలు - ఒకటో, రెండో తప్ప-ఈ గ్రంథంలో చోటుచేసికోలేదు. అష్టపదులకు అనువైన చిత్రాలను చిత్రీకరించడమే ముఖ్య లక్ష్యమైనందున, మురళీకృష్ణారావుగారు ఆ యా శ్లోకాలను ఇందులో చేర్చలేదని భావించవచ్చు.


సుగృహీతనామధేయులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి మంగళాశాసనం సచిత్రమైన ఈ గీతగోవింద కావ్యానికి తిలకాయమానంగా, సువర్ణానికి సౌరభం సమకూడినట్లుగా అలరారుతూవుంది.

హరి స్మరణయెడల ఆసక్తిగల సహృదయులందరికీ ఈ విశిష్ట ప్రచురణ ఆహ్లాదాన్ని అందించగలదని ఆకాంక్షిస్తున్నాము.

**తిరుపతి**

కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు





# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| | పుట | | పుట |
| అష్టపది - 1 | - 5 | అష్టపది - 13 | - 34 |
| అష్టపది - 2 | - 8 | అష్టపది - 14 | - 36 |
| అష్టపది - 3 | - 10 | అష్టపది - 15 | - 38 |
| అష్టపది - 4 | - 12 | అష్టపది - 16 | - 44 |
| అష్టపది - 5 | - 16 | అష్టపది - 17 | - 46 |
| అష్టపది - 6 | - 18 | అష్టపది - 18 | - 48 |
| అష్టపది - 7 | - 20 | అష్టపది - 19 | - 50 |
| అష్టపది - 8 | - 22 | అష్టపది - 20 | - 53 |
| అష్టపది - 9 | - 24 | అష్టపది - 21 | - 55 |
| అష్టపది - 10 | - 28 | అష్టపది - 22 | - 57 |
| అష్టపది - 11 | - 30 | అష్టపది - 23 | - 59 |
| అష్టపది - 12 | - 32 | అష్టపది - 24 | - 61 |

విశాఖపట్టణం
తేది : 12-4-88

# మంగళాశాసనం

**శ్రీమతే రామానుజాయ నమః**
**శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యో నమః**

*"యది హరి స్మరణే నిరతం మనః*
*యది విలాస కలాసు కుతూహలమ్,*
*శృణు తదా జయదేవ సరస్వతీం*
*మధుర కోమల కాంత పదావలీమ్. "*

అని పద్మావతీ చరణ చారణ చక్రవర్తి గీతి సాహితీ నాట్య భువన త్రయ చక్రవర్తి శ్రీ జయదేవ కవిచక్రవర్తి తమ గీత గోవింద కావ్య మధురసాస్వాద యోగ్యతా లక్షణాలను అంతరంగ మధురంగా ఆత్మప్రత్యయంతో అభివర్ణిస్తారు.

హరి స్మరణంలో మనసు నిరతం కావాలి. విలాస కళలలో కుతూహలం ఉండాలి. మనోనిరతి అంతరం; ఆధ్యాత్మికమూను. అదీ స్మరణ శరణం. ఆ స్మరణమూ హరి పర్యవసితము. అందుచేత అత్యంతోపాదేయమే కాదు, అవశ్య స్పృహణీయమూను. కుతూహలం బాహిరం కనుక భౌతికం. కాదు కుతూహలమూ మనోధర్మమే. ఇట్లా ఉభయమూ సమమే మానసమే.

ఐతే ఆ నిరతి, ఈ కుతూహలమూ సమాంతరాలు కాకుండా సంశ్లిష్టాలు, సన్నిహితాలూ ఐతే సకల లోక హితాలు అవుతాయి. భౌతికమైన ప్రతిదానిని ఆధ్యాత్మికంగా సమన్వయం చేసుకోవాలి. సమ్మేళనం కావించుకోవాలి. ఈ విశిష్టమైన అద్వైతంలోనే నిగమాంత పారిజాత ప్రసూనాలు నెత్తావులు విరజిమ్ముతాయి. నిసర్గ రమణీయము, నితాంత దర్శనీయము, సుకుమార రాగ రంజితమూ ఐన విచిత్రమైన చిత్రం ఇది.

ఈ నిరతీ, కుతూహలమూ ఉంటేనే తమ పదావళిని వినమంటారు శ్రీ జయదేవులు. ఆ పదాలు పచ్చకప్పురపు పలుకులు. పద్మభవుని పట్టంపురాణి కాలి అందెల మేలి రవళులు. లోకంలో ద్విపద, చతుష్పద; షట్పదాలను చూస్తుంటాం. అపద, ద్విపద, చతుష్పద జాతులన్నిటినీ అలరించేవి శ్రీ జయదేవ కవిచంద్రుల అష్టపదులు.

అష్టపదుల మాధుర్యం ఆంతరం. కోమలత్వం బాహిరం. కాంతత్వం ఉభయ ధర్మి, ఇటు మాధుర్యాన్ని అటు కోమలత్వాన్ని కాంతత్వం సంఘటితం చేస్తోంది. అన్యోన్యమైన, అద్వితీయమైన, అనపాయమైన, ఆప్యాయనమైన అనుబంధాన్ని ఆ జంటకు సంతరిస్తోంది యీ 'కాంత'. ఇక్కడ 'మధుర'

వ్యంజితుడు పురుషోత్తముడు. 'కోమల' నాయిక. జీవరూప. సఖీరూప 'కాంత' ఆచార్య స్థానీయురాలు. విడివడిన జీవేశ్వరుల సమాగమానికి పురుషకారభూత. ఇదీ గీతగోవింద రహస్యం. పై శ్లోకంలో జయదేవ కవిచంద్రులు చక్కటి కావ్యార్థ సూచనం కావిస్తున్నారు.

ఇందులోని శృంగారం లౌకికం కాదు, కావ్య సాధారణమూ కాదు. మరి! అతిలోక రమణీయం, దివ్యం. భక్తి రూపాపన్నమైన మధురోజ్జ్వల రసరాట్టు. 'శృంగారయంతి హృదయం' అని, 'పృథగేవ భక్తిరసరాట్' అనీ ఆచార్యులు అంగీకరించి ఆదరించిన, ఆళ్వారులు అనుభవించిన మధుర రసం.

ఇట్లాంటి ఉదాత్త గంభీరము, మధురోజ్జ్వలము, కాంత కోమలము, అనుత్తమము, అపూర్వము, అచింత్య దివ్యాద్భుతమూ ఐన గీత గోవింద మధుర మహా ప్రబంధాన్ని - ఆలంకారిక మర్యాదలు, నాట్యకోవిదుల నయగారాలు, సంగీత మర్మజ్ఞుల సరాగాలు, వేదాంతవిదుల విపులీకరణాలు, చిత్ర కళా చతురుల విచిత్ర రాగ రంజిత శైలీవిలాసాలు - ఆకళించుకొని, అన్నిటినీ 'ఆపోశనం' పట్టి, అంతరంగంలో పదిలంగా నెలకొల్పుకొన్న శ్రీమాన్ డా. మురళీ కృష్ణారావుగారు రసజ్ఞశేఖరుల మెప్పుదల మేరకు ఉదాత్త - రమణీయంగానే కాదు, ఔచితీసహంగానూ తమ కుంచెతో రూపొందించి సహృదయుల కృతజ్ఞతకు పాత్రులయినారు. భక్తిరస లేపంతో ఎదకుంచెతో మరళీమోహనుని రహస్య తత్త్వాన్ని రసికశిఖామణుల కనులముందు నిలిపిన శ్రీమాన్ మురళీ కృష్ణారావుగారు ఇట్లాగే ఇకముందుకూడా ఇట్లాంటివాటి కన్నిటికి మూలమయిన ఆళ్వారుల దివ్యప్రబంధ సంప్రదాయాలను చిత్రించి తమ జన్మ చరితార్థం చేసుకోవాలని మంగళాశాసనం చేస్తున్నాం. ఈ చిత్రగోవింద ప్రబంధాన్ని దర్శించి, పరవశించి, పరమానందం పొందే సహృదయులు ఎందరో ఉంటారు. వారందరూ సంప్రదాయ రహస్యాలను, మురళీకృష్ణుని చిత్ర సౌందర్య రహస్యాలను సదస్యాలుగా గుర్తించి అనుభవించాలనీ, ఆనందించాలనీ అనేక మంగళా శాసనములు కావిస్తున్నాం.

*చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి.*

# కృతజ్ఞతాంజలి

*శృంగార వేదాంత సమ్మిళిత రాధాకృష్ణుల ప్రణయ లీలలను అతిరమణీయంగా విపులీకరించే జయదేవకవి విరచిత 'గీతగోవింద కావ్యం' అంటే నాకు చాలా ఇష్టం. అది 1966వ సంవత్సరం అనుకుంటా. విశాఖపట్నం ఆంధ్ర వైద్య కళాశాలలో చదువుకుంటున్న రోజుల్లో గీతగోవింద కావ్యంనుండి కొన్ని అష్టపదులకు వర్ణచిత్రాలు తీరిక సమయాల్లో చిత్రించి, వాటిని 1974లో వైద్యకళాశాల స్వర్ణోత్సవాల్లో ప్రదర్శించడం జరిగింది. అవి రసజ్ఞుల మన్ననలను పొందటం జరిగింది. వైద్య వృత్తిలో స్థిరపడిన తరువాత 1982 నుండి 1987 వరకు పూర్తి 'గీతగోవింద' వర్ణచిత్రాలు పునఃప్రారంభించి సుమారు 40 చిత్రాలను చిత్రించడం జరిగింది. అనంతరం 1988వ సంవత్సరం విశాఖపట్నంలో విశ్వశాంతి యజ్ఞ సందర్భంగా మా ఆధ్యాత్మిక గురుదేవులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చినశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి దివ్యహస్తాలతో ఆ చిత్రాలన్నీ ఆవిష్కరింపబడటం జరిగింది. శ్రీ స్వామివారు ఈ దాసునికి మంగళాశాసనాలు కృపచేసేరు. శ్రీవారికి ఈ దాసుని దాసోహాలు ! ఈ చిత్రకావ్యం శ్రీవేంకటేశ్వరస్వామివారి శ్రీచరణాలకు చేరటం నా అదృష్టం !*

*ఈ చిత్రాలన్నీ ఒక పుస్తక రూపంలో వస్తే బాగుంటుందని ప్రోత్సహించిన తి.తి.దేవస్థానం పూర్వ పాలకమండలి అధ్యక్షులు కీ.శే. సి. అన్నారావు గారికి - ఎడిటర్ కీ.శే. కాట్రపాటి సుబ్బారావు గారికి నా కృతజ్ఞతలు.*

*నా చిత్రకళాశైలిని, అర్హతను గుర్తించి, ఆమోదించిన లలితకళా ఎకాడమి న్యూఢిల్లీ వారికి నా కృతజ్ఞతలు. ఈ జన్మనిచ్చి నా ఉన్నతికి కారకులైన నా తల్లిదండ్రులు చూడామణి, మాధవరావులకు సదా ఋణపడి ఉంటాను. నా ఈ చిత్ర రచనలో నాతోపాటు ఛాయవలె అనుసరించి సాయపడిన నా శ్రీమతి మైథిలీకుమారికి నా కృతజ్ఞతలు. ఈ పుస్తకాన్ని తమ ప్రచురణగా స్వీకరించిన తి.తి.దేవస్థానం కార్యనిర్వహణాధికారులు - శ్రీ ఎమ్.వి.ఎస్ ప్రసాద్‌గారికి, శ్రీ ఎమ్.కె.ఆర్. వినాయక్ గారికి, డా॥ ఐ.వి. సుబ్బారావుగారికి నా కృతజ్ఞతలు.*

*ఎడిటర్ శ్రీ ఎన్.ఎస్. రామమూర్తిగారికి, ఈ గ్రంథాన్ని చక్కగా ప్రచురించిన* **కీర్తి ఆఫ్‌సెట్ ప్రింటర్స్** *తిరుపతి వారికి నా కృతజ్ఞతలు సమర్పిస్తున్నాను.*

డా॥ చెలికాని మురళీకృష్ణారావు

# INTRODUCTION

*Jayadeva's "GEETHA GOVINDAM" written in Sanskrit has unique place in Indian literature. It is a source of religious inspiration to ancient and modern Vaishnavites. The poem is dedicated in devotion to Lord Sri Krishna. It's theme is Krishna's Love with Radha in a rite of spring. Jayadeva uses, intense earthly passion to express the complexities of divine and human love. Critics and devotees interpret the love between Radha and Krishna as an allegory of human soul's love for God.*

*The young and the old, the scholar and the layman the religious man and the common man continued to appreciate the emotional lyricism and musical content of the poem in its variations on the theme of separated lover's passion. Jayadeva belonged to 12th century and lived the life of an ascetic wandering from place to place. But soon he abandoned that life after marrying Padmavati, a dancing girl and devoted himself to God. Jayadeva composed Geetha Govindam while Padmavati danced before him. The songs of the Geetha Govindam were not only sung and recorded but danced in temples and halls. The poem was translated into various Indian and Foreign languages. Critics have discussed the various aspects of the poem and many interpretations have come. Sir William Jones translated it into English in 1792. Again Sir Edwin Arnold translated it in 1875. German poet RUCKERT translated into German in 1836 and it is nearer to the original form. Portions of the songs have also become the major subject in painting. Thus Geetha Govindam attained national and international popularity and became a part of music and dance in devotional literature.*

**Dr. Ch. Murali Krishna Rao,**
*Bobbili*

# జయదేవుడు - మధురభక్తి

*డా॥ చెలికాని మురళీకృష్ణారావు.*

*"యది హరిస్మరణే సరసం మనో*
*యది విలాస కలాసు కుతూహలం,*
*మధుర కోమల కాన్తపదావలీం*
*శృణు తదా జయదేవ సరస్వతీమ్. "*

శ్రీమన్నారాయణుని ధ్యానించుట యందు అనురాగము, అభిరుచి, విలాస కళలందు కుతూహలమూఉంటే సుకుమారములూ, సుమధురములయిన పదములతో నిండిన జయదేవ కవి కవితా సరస్వతిని వినమని తన కావ్యప్రారంభంలోని శ్రీసూక్తిద్వారా ప్రార్థిస్తాడు జయదేవుడు. ఈ కావ్యమందలి ప్రధానాంశాలు హరిస్మరణము, రాధాకృష్ణుల ప్రణయ లీలలను విప్రలంభ సంభోగ శృంగారములు కడు రమ్యంగా వర్ణింపబడినవి. ఇందు రాధ (జీవాత్మ) శ్రీకృష్ణుడు (పరమాత్మ)గా చిత్రింపబడెను. జీవేశ్వరుల ఐక్యమే ఇందలి రహస్యం. దీనిలోని శృంగారము మధురభక్తిమయము. ఈ కావ్యము అభినయానుకూలము. జయదేవుడు తన భార్య పద్మావతి, ప్రియమిత్రుడు పరాశరుడు మొదలగు వారితో కలిసి శ్రీకృష్ణారాధన చేసెడివాడు -"విహిత పద్మావతీ సుఖసమాజే భణతి జయదేవ కవి రాజరాజే".

జయదేవుడు క్రి.శ. 11వ శతాబ్దపు చివర, 12వ శతాబ్దపు ప్రారంభంలోను ఉండినవాడు. ఇతని తల్లిదండ్రులు రమాదేవి భోజదేవులు. "శ్రీ భోజదేవ ప్రభవస్య రాధాదేవీ సుత శ్రీజయదేవకస్య .......... " అని కవి తన విషయాన్ని చాలా క్లుప్తముగ గీతగోవింద కావ్యంలో తెలిపినాడు. ఇతని జన్మస్థానం బిందు బిల్వ గ్రామం. ఈ గ్రామం ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ క్షేత్రానికి దగ్గరలో ఉంది. తన జన్మస్థలం గురించి - "బిందు బిల్వ సముద్ర సంభవ రోహిణీ రమణేన" అని 7వ అష్టపదిలో పేర్కొన్నాడు. ఈ బిందుబిల్వ గ్రామాన్నే కిందుబిల్వమని, తిందుబిల్వమని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతంగురించి ఉత్కళులు జయదేవుడు తమ ప్రాంతంవాడని అంటారు, వంగదేశీయులు జయదేవుడు తమవాడనే ఒక వివాదం కూడా ఉంది. ఇతడు 11వ శతాబ్దపు వంగదేశ పాలకుడైన లక్ష్మణసేన మహారాజు ఆస్థానమున ఉండెను. లక్ష్మణసేన మహారాజు సభా మందిర ద్వార శిలాపట్టమున ఈ క్రింది శ్లోకం చెక్కబడివుంది.

శ్లో॥ ***గోవర్ధనశ్చ శరణో జయదేవ ఉమాపతిః,***
***కవిరాజశ్చ రత్నాని సమితౌ లక్ష్మణస్య చ.***

జయదేవుడు లక్ష్మణసేన మహారాజు ఆస్థానమున ఉండె ననుటకు పై శ్లోకము ఆధారము.

ఈ. గీతగోవింద కావ్యంలో ఎనిమిదేసి పాదాలుగల 24 అష్టపదులు, 12 సర్గలుగా విభజింపబడ్డాయి. ఇందులో 92 శ్లోకాలుకూడా ఉన్నాయి. ఈ మహాకావ్యం శ్రీమద్భాగవతంవలె ద్వాదశ సర్గలుగా విభజింపబడింది. అష్టాక్షరీ మంత్రతుల్యములగు ఇరువది నాలుగు గేయములుగా రచించబడినది. ఈ గేయము లన్నియు సంగీత నాట్యానుకూలముగ ఉన్నవి. ఈ గీతాలన్నీ భావ శృంగారాలు, హృదయ శృంగారాలు. ఎల్లప్పుడూ యమునా తీరంలోని ఇసుక తిన్నెల మీద, చల్లని పిల్లగాలులు వీస్తుంటే, పిల్లనగ్రోవి ఊదుతూ హృదయంలో నిలిపిన శ్రీకృష్ణుణ్ణి తలచుకుంటూ జయదేవుడు ఉన్మాదిగా కృష్ణాన్వేషిగా నిరంతరం అస్థిరుడుగ తిరిగేవాడు. విశ్వాత్మక స్వరూపుడైన శ్రీకృష్ణుడు, రాధా, గోపికాస్త్రీల (జీవాత్మలతో) చేసిన రాసక్రీడ కేవలం ఇంద్రియరతి కాదు,

ఆత్మ రతి. పరమాత్మకు, సర్వజీవకోటికి మధ్య నిరంతరం జరిగే ఆత్మరతి. అహంకారంతో అలమటించే రాధను, చెలికత్తె (ఆచార్యస్థానీయురాలై) బృందావనంలో విహరించే శ్రీకృష్ణవైభవాన్ని చెబుతూ, శ్రీకృష్ణుని దగ్గరకు చేరమని ప్రోత్సహిస్తుంది.

పద్మావతీ చరణ చారణ చక్రవర్తి అయిన జయదేవుడు రాధామాధవ తత్త్వోపాసన చేసి, తనభార్య అయిన పద్మావతి నృత్యం చేస్తుంటే తన గీత గోవింద కావ్యాన్ని పూర్తిచేస్తాడు.

జయదేవుడు రాధాకృష్ణుల లీలలను ప్రతిపాదిస్తూ కావ్య ప్రారంభంలో, ఆశీర్వచనము, నమస్క్రియ, వస్తునిర్దేశము - అను మూడిటిలో ఒక దానిని - అనగా రాధామాధవుల రహస్య కేళిని ఇక్కడ వస్తునిర్దేశ మంగళవాచకంగా ప్రతిపాదిస్తాడు.

శ్లో॥ మేఘై ర్మేదుర మమ్బరం వనభువశ్శ్యామా స్తమాల ద్రుమైః
నక్తంభీరు రయం త్వమేవ తదిమం రాధే! గృహం ప్రాపయ,
ఇత్థం నందనిదేశత శ్చలితయోః ప్రత్యధ్వ కుంజద్రుమం
రాధా మాధవయో ర్జయన్తి యమునాకూలే రహః కేళయః. "

"ఆకాశం అంతా కారుమేఘాలతో కదను త్రొక్కుతోంది. చీకటి కానుగు చెట్లతో యమునాతీరం అంతటా చీకటి క్రమ్ముకున్నది. చీకటి అంటే శ్రీకృష్ణుడు భయపడతాడు. నీవే కృష్ణుణ్ణి ఇంటికి చేర్చ"మని నందుడు రాధకు అప్పజెపుతాడు. నందుని ఆజ్ఞప్రకారం బయలుదేరిన రాధాకృష్ణులు చెట్టు చెట్టున, ప్రతి పొదరింటను విహరించిన యమునా తీర రహః కేళులు సర్వోత్కృష్టములగు గాక!'' అని జయదేవుడు కావ్యాన్ని ప్రారంభిస్తాడు.

ప్రారంభించిన కావ్యం నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని - దశావతార వర్ణన - "ప్రళయ పయోధి జలే ధృతవానసి వేదం".......లో వర్ణిస్తాడు. కాని, దశావతార వర్ణనలలో కృష్ణావతారాన్ని పేర్కొనలేదు. శ్రీ కృష్ణుణ్ణే పరబ్రహ్మముగ తలంచేడు.

రెండవ అష్టపది అయిన "శ్రిత కమలా కుచమండల! ధృత కుండల ............." అని శ్రీకృష్ణుని స్వరూప, గుణ విభూతుల్ని నిరూపించి మంగళా శాసనం చేస్తాడు.

రాధాకృష్ణుల శృంగార విలాసాలను సరసంగ వర్ణింపదలచి, శ్రీకృష్ణవిరహంతో సంతప్త చిత్తురాలైన రాధతో ఆమె చెలికత్తె ఇలా అంటుంది —

శ్లో॥ "వసన్తే వాసన్తీ కుసుమ సుకుమారై రవయవై
భ్రమన్తీం కాంతారే బహువిహిత కృష్ణానుసరణాం,
అమన్దం కన్దర్పజ్వర జనిత చిన్తాకులతయా
వలద్బాధాం రాధాం సరస మిద మూచే సహచరీ. "

వసంతకాలంలో బండి గురివింద పూగుత్తులవలె కోమల అవయవాలు కల రాధ అమందకందర్ప జ్వరంతో బాధపడుతోంది. అలా బాధపడుతున్న రాధతో చెలికత్తె ఇలా అంటుంది.

లలిత లవంగలతా పరిశీలన కోమల మలయసమీరే
మధుకర నికర కరమ్బిత కోకిల కూజిత కుఞ్జకుటీరే

**విహరతి హరి రిహ సరస వసన్తే నృత్యతి**
**యువతి జనేన సమం సఖి!**

ఇంకా శ్రీకృష్ణుని చేష్టలను చెలికత్తె రాధకు ఇలా చెబుతుంది "చందన చర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ ................." - వివిధ చేష్టిత గోపి గణ పరివృతుడైన శ్రీకృష్ణుని దగ్గరకు వెళ్ళమని రాధకు ఆమె చెలికత్తె చెబుతుంది. ఇన్ని కార్యములు శ్రీకృష్ణుడు సర్వాత్మకుడు కాబట్టి ఒక్కడే చేయగలిగాడు. పలు రూపములు ధరించికాని, లేక ఒకరిని ఆలింగనము చేయుచు, ఒకదానిని ముద్దుపెట్టుకొనుచు, ఇంకొక గోపికను చూచుచు - ఇలాగని శ్రీకృష్ణుని సామర్థ్యమును గురించి చెప్పవచ్చును.

రాధ తన ఎదుట ఇతర గోపికాస్త్రీలతో విహరించు శ్రీకృష్ణుని చూచి యోర్వలేక ఒక పొదరింట చేరి, తన అతిశయానికి లోపం రాకుండా తన చెలికత్తెతో శ్రీకృష్ణునిపై తనకు ఉన్న అనురాగాన్ని వివరిస్తూ, ఇతర గోపికాస్త్రీలతో విహరించు శ్రీకృష్ణునే తన మనస్సు కోరుతున్నదని, తిరిగి శ్రీకృష్ణునితో సమాగమం ఏర్పాటు చేయమని చెలికత్తెతో ఇలా అంటుంది -

**"సంచర దధర సుధామధుర ధ్వని ముఖరిత మోహనవంశం**

**చలిత దృగంచల చంచల మౌళి కపోల విలోల వతంసమ్.**

**రాసే హరి మిహ విహిత విలాసం** " అని అంటుంది రాధ.

ఇతర గోపికాస్త్రీలతో కూడి ఉన్న శ్రీకృష్ణుని చూసి రాధ బాధపడి వెళ్ళిపోతుంది. రాధ వెళ్ళి పోవడం చూసి శ్రీకృష్ణుడు విచారిస్తాడు.

**"మా మియం చలితా విలోక్య వృతం వధూనిచయేన**

**సాపరాధతయా మయాపి నివారితాతిభయేన** ................." అని శ్రీకృష్ణుడు విచారిస్తాడు.

అలా రాధా వియోగంతో బాధపడుతున్న శ్రీకృష్ణుడికి రాధ చెలికత్తె "సా విరహే తవ దీనా ............" తవ విరహే వనమాలీ సఖి! సీదతి రాధే" అని దౌత్యం నెరపుతుంది.

విరహతాపంవలన రాధ కదలలేక ఒక పొదరింట చేరి కూలబడుతుంది. చీకటిని చూసి శ్రీ కృష్ణుడే వచ్చాడని కౌగలించుకోబోతుంది. ఈ పరిస్థితి నంతటిని రాధ చెలికత్తె "పశ్యతి దిశి దిశి రహసి భవంతం, నాథ! హరే! జగన్నాథ! హరే! సీదతి రాధా వాసగృహే! "..... అని శ్రీకృష్ణునితో చెబుతుంది.

సఖీ జనుల మాటలు నమ్మి ఆత్రుతతో చంద్రోదయం అయినా ఇంకా శ్రీకృష్ణుడు రాలేదని, చెలికత్తెల మాటలు నమ్మి మోసపోయేనని, పంపిన దూతికను శంకిస్తుంది. - "కథిత సమయేఽపి హరి రహహ! నయయౌ వనం

.................... యామి హే! కమిహ శరణమ్
సఖీజన వచన వంచితాఽహమ్?..............||

శ్రీ కృష్ణుడు తిరిగి రాధ దగ్గరకు చేరుతాడు. అన్యస్త్రీల సంయోగ చిహ్నాలను చూసిన రాధ శ్రీకృష్ణుని నిందించి ఖండిస్తుంది. "యాహి మాధవ! యాహి కేశవ!

మా వద కైతవ వాదమ్ ..............." అని అంటుంది రాధ. తిరిగి శ్రీకృష్ణుడు అలిగి వెళ్ళిపోతాడు. రాధ దుఃఖంతో కలహాంతరితయై విలపిస్తుంది.

సాయంకాలం చెలికత్తె సాంత్వన వాక్యాలచే రాధ కోపం కొంత తగ్గుతుంది. శ్రీ కృష్ణుడు రాధచెంత చేరి - ప్రియే చారుశీలే!.................. స్మర గరళ ఖండనం మమ శిరసి మండనం, ధేహి పదపల్లవ ముదారం .................." అని బ్రతిమాలి రాధను ప్రసన్నురాలిని చేసుకుంటాడు శ్రీకృష్ణుడు. మిగిలిన 20, 21, 22, 23, 24, అష్టపదులు శృంగార రాసలీలా మహోత్సవంగా ఈ కావ్యం ముగుస్తుంది.

ఈ గీత గోవింద కావ్యమున దివ్యమైన భగవద్రహస్యము గర్భితమై యున్నది. జీవుడు ముక్తిని పొందుటకు తత్త్వార్థము ఈ కావ్యమున పొందుపరచబడినది. రాధ (జీవుడు) పరమాత్మయందు మధురభక్తిని పొందియుండటమే ఇందలి విశిష్టత. శ్రీకృష్ణపరమాత్ముడే నాయకుడు. భక్తుడే నాయిక.

జయదేవునికి ఈ గీతగోవింద కావ్యరచన ద్వారా భగవత్ దర్శనం లభించింది. రాధా కృష్ణుల ప్రణయలీలలను వర్ణిస్తూ 19వ అష్టపది అయిన "ప్రియే చారుశీలే ...............వదసి యది కించిదపి ........ స్మర గరళ ఖండనం మమ శిరసి మండనం ధేహి పదపల్లవ ముదారం ............" అను చరణాన్ని వ్రాసి, శ్రీకృష్ణుడు మన్మథ తాపంతో బాధపడుతూ, ఆ తాపాగ్నిని ఉపశమింపచేసుకోవటానికి, తన తలపై రాధ చిగురుటాకులవంటి కోమలమైన ఆమె పాదాలను ఉంచమని ప్రాధేయపడినట్లు వ్రాసి, భగవంతుని తలపై రాధ పాదాలు ఉంచటం అనుచితమని తలంచి, వ్యాకుల మనస్సుతో జయదేవుడు అభ్యంగన స్నానార్థమై వెళ్ళివచ్చేసరికి తాను మొదట వ్రాసిన పదాలే తిరిగి వ్రాయబడి ఉండటం, జయదేవుని రూపంలో శ్రీకృష్ణుడు వచ్చి ఆ పదాన్ని పూర్తిచేసి భోజనం చేసి వెళ్ళటం, తన భార్యద్వారా జరిగిన విషయం తెలిసికొని అమితానందం పొందుతాడు. శ్రీకృష్ణదర్శన భాగ్యం అయింది కాబట్టి ఈ అష్టపదిని 'దర్శనాష్టపది' అని అంటారు. ఈ గీతగోవింద కావ్యంద్వారా జయదేవుని భక్తి భావమును, అతనిపై భగవంతునికి గల కటాక్షమును తెలుస్తున్నాయి.

పూరీరాజయిన పురుషోత్తమ గజపతి జయదేవుని గీతగోవిందం వంటిదేయైన "అభినవ గీత గోవిందం" అనే కావ్యాన్ని రచించాడు. తన కావ్యాన్నే ప్రజలు ఆదరించాలని శాసనం చేశాడు. జయదేవుని కావ్యవైశిష్ట్యాన్ని పరీక్షింపదలచి, తన కావ్యంతోబాటు జయదేవుని కావ్యాన్నికూడా జగన్నాథస్వామి పాదకమలముల వద్ద ఉంచి, మర్నాడు ఉదయం చూడగా జయదేవుని కావ్యం జగన్నాథుని దివ్యహస్తంలో ఉంది. రాజు రచించిన కావ్యం నేలపై ఉంది.

ఈ గీత గోవిందాష్టపదులు అనేక దేవాలయాలలో పాడుబడుతున్నవి. పూరీజగన్నాథస్వామి ఆలయమందు నేటికి అనుదినం ఈ అష్టపదులు గానం చేయబడుచున్నవి. ఈ దేవాలయగోడలపై ఈ అష్టపదులు అన్ని వ్రాయబడినవి. పూరీ జగన్నాథస్వామి పవ్వళింపు సేవలో స్వామికి ఇష్టమైన "ధీర సమీరే యమునా తీరే వసతి వనే వనమాలీ ............ నామసమేతం కృత సంకేతం వాదయతే మృదు వేణుం ........" అనే 11వ అష్టపదిని అనుదినం గానం చేస్తుంటారు.

16వ శతాబ్దపు ప్రఖ్యాత వైష్ణవ భక్తుడైన శ్రీ చైతన్య మహాప్రభువు తన పాదయాత్రలో పూరీ చేరి అక్కడ చాలా సంవత్సరాలు ఉన్నారు. ఈయన పూరీ జగన్నాథస్వామి దేవాలయంలో నిత్యం గానం చేసే అష్టపదులను విని, ప్రభావితుడై గీతగోవింద కావ్యానికి తన భక్తి సిద్ధాంతంలో విశిష్టస్థానం కల్పించాడు.

సంగీత త్రిమూర్తులలో ఒకరైన నాదబ్రహ్మ శ్రీత్యాగరాజస్వామివారు చిన్నతనంలో ఆయన తల్లి నేర్పిన అష్టపదులను నిత్యం పూజామందిరంలో పాడుకునేవారట !

సంగీత, సాహిత్య, నృత్యాల మేళవింపైన ఈ కావ్యానికి అనేక విద్వాంసులు వ్యాఖ్యలు రచించారు. భారతదేశంలోనే కాకుండా, ఇతర దేశాలలోకూడా ఈ రమణీయ ప్రబంధం ఎంతో ప్రాచుర్యం పొందింది. లాటిన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలోకికూడా గీతగోవింద కావ్యం అనువదింపబడింది. ✳

# శ్రీ జయదేవకవికృత గీతగోవింద కావ్యము

# శ్రీజయదేవకవికృత గీతగోవింద కావ్యము

## ప్రథమ సర్గము - సామోద దామోదరము

### మంగళాచరణము

శ్రీకృష్ణభక్తుడగు జయదేవమహాకవి శ్రీకృష్ణ లీలలను ప్రతిపాదించుచు గీతగోవిందమను మహాకావ్యమును ప్రారంభించుటకు ముందర ఆశీర్వచనము, నమస్కారము, వస్తునిర్దేశము - అను మూడింటిలో ఒకదానితో మంగళము చేయుట కవి సాంప్రదాయము కావున, ఇక్కడ రాధామాధవ రహస్యకేళి - అను వస్తు నిర్దేశమును ప్రతిపాదించుచు మంగళ వాచకము చేయుచున్నారు.

శ్లో॥ మేఘై ర్మేదుర మమ్బరం వనభువ శ్శ్యామా స్తమాలద్రుమైః
నక్తంభీరు రయం త్వమేవ తదిమం రాధే! గృహం ప్రాపయ,
ఇత్థం నందనిదేశత శ్చలితయోః ప్రత్యధ్వకుంజద్రుమం
రాధామాధవయో ర్జయన్తి యమునాకూలే రహఃకేళయః.

### తాత్పర్యము .

శ్రీకృష్ణుని పెంపుడు తండ్రియైన నందుడు రాధతో యిలా అంటున్నాడు. 'రాధా! ఆకాశమున మేఘములు దట్టముగా పట్టినవి. అరణ్యా భూములన్నీ చీకటి కానుగచెట్లతో మరింత చీకటిగా ఉన్నవి. కృష్ణునకు రాత్రంటే భయం. కావున అతనిని త్వరగా నీవు ఇంటికి చేర్చవలెను...... అలా' బయలుదేరి యమునాతీరంలో ఒక్కొక్క పొదరింటియందు ఒక్కొక్క చెట్టుక్రిందను విహరిస్తున్న రాధాకృష్ణుల రహస్యక్రీడలు సర్వోత్కృష్టములై యున్నవి.



"మేఘై ర్మేదుర మమ్బరం వనభువ శ్శ్యామా స్తమాలద్రుమైః
నక్తంభీరు రయం త్వమేవ తదిమం రాధే! గృహం ప్రాపయ"



# అష్టపది - 1

## దశావతార కీర్తి ధవళము

శ్రీమన్నారాయణుడు ప్రతియుగమునందు, భక్తరక్షణార్థము, దుష్టశిక్షణార్థము, ధర్మాన్ని లోకమున నిలుపుటకు భూమియందు అవతరించుచనను గీతావాక్య ప్రకారము, భూమిపై అవతరించిన దివ్యావతార ధ్యానమొనర్చి, నిర్విఘ్నముగా తనగ్రంథము పూర్తియగునని జగత్ప్రసిద్ధములైన దశావతారములను కవి స్తుతించుచున్నారు.

## అవతార వర్ణనము

### మాళవ రాగము - రూపక తాళము

1. ప్రళయ పయోధిజలే ధృతవానసి వేదం
విహిత వహిత్ర చరిత్ర మఖేదమ్.
కేశవ! ధృత మీనశరీర! జయ జగదీశ! హరే! ధ్రువమ్.

2. క్షితి రతి విపులతరే తవ తిష్ఠతి పృష్ఠే
ధరణి ధరణ కిణ చక్రగరిష్ఠే.
కేశవ! ధృత కచ్ఛపరూప! జయ జగదీశ! హరే! ధ్రు.

3. వసతి దశన శిఖరే ధరణీ తవ లగ్నా
శశిని కళఙ్కకలేవ నిమగ్నా.
కేశవ! ధృత సూకరరూప! జయ జగదీశ! హరే! ధ్రు.

4. తవ కరకమలే నఖ మద్భుత శృఙ్గం
దళిత హిరణ్యకశిపు వరభృఙ్గమ్.
కేశవ! ధృత నరహరిరూప! జయ జగదీశ! హరే! ధ్రు.

5. ఛలయసి విక్రమణే బలి మద్భుత వామన!
పదనఖ నీర జనిత జన పావన!.
కేశవ! ధృత వామనరూప! జయ జగదీశ! హరే! ధ్రు.

6. క్షత్రియ రుధిరమయే జగదపగత పాపం
స్నపయసి పయసి శమిత భవతాపమ్.
కేశవ! ధృత భృగుపతిరూప! జయ జగదీశ! హరే! ధ్రు.

### తాత్పర్యము

1. జగదీశా! హరీ! కేశవా! చేపరూపము ధరించినవాడా! ప్రళయకాల సముద్రజలములో మునిగిపోయిన వేదాలను సునాయాసంగా ఓడవలె ఉద్ధరించినావు. అట్టి నీకు జయమగుగాక!

2. కూర్మావతారమును నుతించుచున్నారు - ఈ భూమి నంతటిని పాతాళమునకు దిగబడిపోకుండ కూర్మావతారమెత్తి మూపున మోయుచున్నావు.

3. నీ కోరకొనలందు యెత్తిన భూమి చంద్రుని యందు మచ్చవలె నల్లగా ప్రకాశించుచున్నది. అట్టి వరాహావతారమును దాల్చితివి.

4. శ్రీకృష్ణా! దుర్మార్గుడైన హిరణ్యకశిపుని శరీరమును తామర పూవువంటి చేతికొనగోటితో చీల్చివేసితివి.

5. శ్రీకృష్ణా! నీవు వామనావతారము నెత్తినపుడు పొట్టివాడవై ఆకాశమున కెత్తిన నీపాదమును బ్రహ్మ కడుగగా, నీ కాలిగోటి కంటిన జలబిందువు గంగానదిగా ప్రవహించి లోకమును పావనము చేసినది. నీవు త్రివిక్రముడవై బలిచక్రవర్తిని పాతాళానికి త్రొక్కితివి.

6. ఓ కృష్ణా! పరశురామావతార మెత్తి, యిరువది యొకమారు క్షత్రియులను సంహరించి భూలోకమును గాపాడితివి.

7. వితరసి దిక్షు రణే దిక్పతి కమనీయం
దశముఖ మౌళిబలిం రమణీయమ్.
కేశవ! ధృత రామ శరీర! జయ జగదీశ! హరే! ధ్రు.

7. ఓ శ్రీకృష్ణా! నీవు రఘువంశమునందు శ్రీరాముడవై జనించి, రావణుని పదితలలు పడగొట్టి దిక్పాలకులకు క్షేమము చేకూర్చితివి.

8. వహసి వపుషి విశదే వసనం జలదాభం
హలహతి భీతిమిళిత యమునాభమ్.
కేశవ! ధృత హలధరరూప! జయ జగదీశ! హరే! ధ్రు.

8. ఓ కృష్ణా! బలరామరూపమును ధరించిన హరీ! నీ నాగలిదెబ్బకు భీతిల్లి నీవైపు పరుగెత్తుకొని వచ్చిన యమునానదివలె నున్న నల్లని బట్టను గట్టుకొన్నవాడా!

9. నిందసి యజ్ఞవిధే రహహ శ్రుతిజాతం
సదయ హృదయ దర్శిత పశుఘాతమ్.
కేశవ! ధృత బుద్ధశరీర! జయ జగదీశ! హరే! ధ్రు.

9. ఓ కృష్ణా! యజ్ఞ ప్రక్రియలో పశుహింస నిషేధమని తలచిన కరుణామయుడవు. బుద్ధావతారా! నీకు జయము !

10. మ్లేచ్ఛనివహ నిధనే కలయసి కరవాలం
ధూమకేతుమివ కిమపి కరాలమ్.
కేశవ! ధృత కల్కిశరీర! జయ జగదీశ! హరే! ధ్రు.

10. ఓ శ్రీకృష్ణా! కలియుగాంతమందున దుర్మార్గులను శిక్షించుటకై తోకచుక్కవంటి ఖడ్గాన్ని ధరించినట్టి కల్క్యవతారరూపా! నీకు జయమగుగాక!

11. శ్రీజయదేవ కవేరిద ముదిత ముదారం
శృణు శుభదం సుఖదం భవసారమ్.
కేశవ! ధృత దశవిధ రూప! జయ జగదీశ! హరే! ధ్రు.

11. ఈ రీతిగ పది విధములైన రూపములను ధరించిన కృష్ణా! శుభమిచ్చునది, సుఖము నిచ్చునది, సంసార సారమైనది, జయదేవకృతమైన దీ కృతి. ఈ కృతిని అవధరించు స్వామీ! కేశవా! హరే! నీకు జయమగు గాక!



# అష్టపది - 2

## హరి విజయ మంగళాచారము

అవ. కావ్యారంభములో దశావతార వర్ణనమను మంగళమును గావించి, శ్రీకృష్ణుని స్వరూప గుణాదికములచే మంగళాశాసనము నొనర్చుచున్నాడు.

### భైరవి రాగము - త్రిపుట తాళము

1. శ్రిత కమలా కుచమండల! ధృత కుండల! ఏ
కలిత లలిత వనమాల! జయజయ దేవ! హరే! ధ్రువమ్.

2. దినమణి మణ్డల! మణ్డన! భవఖణ్డన! ఏ
ముని జనమానస హంస! జయజయ దేవ! హరే! ధ్రు.

3. కాళియ విషధర గఞ్జన! జనరఞ్జన! ఏ
యదుకుల నళిన దినేశ! జయజయ దేవ! హరే! ధ్రు.

4. మధు ముర నరక వినాశన! గరుడాసన! ఏ
సురకుల కేళి నిదాన! జయజయ దేవ! హరే! ధ్రు.

5. అమలకమల దళ లోచన! భవ మోచన! ఏ
త్రిభువన భవన నిదాన! జయజయ దేవ! హరే! ధ్రు.

6. జనకసుతా కుచభూషణ! జిత దూషణ! ఏ
సమర శమిత దశకంఠ! జయజయ దేవ! హరే! ధ్రు.

7. అభినవ జలధర సున్దర! ధృత మన్దర! ఏ
శ్రీముఖచన్ద్ర చకోర! జయజయ దేవ! హరే! ధ్రు.

8. తవ చరణే ప్రణతా వయమితి భావయ ఏ
కురు కుశలం ప్రణతేషు జయజయ దేవ! హరే! ధ్రు.

9. శ్రీజయదేవకవే రిదం కురుతే ముదం ఏ
మఙ్గళ ముజ్జ్వలగీతం జయజయ దేవ! హరే! ధ్రు.

### తాత్పర్యము

1. శ్రీదేవి కుచాలింగన తత్పరుడవై చెవులయందు కుండలములను దాల్చి పాదముల పర్యంతము వ్రేళ్లాడు తులసిమాలను ధరించి ఆనందించిన శ్రీకృష్ణా! నీకు మంగళము.

2. సూర్య మండలాన్ని ప్రకాశింపజేయువాడా! మునుల మనస్సులందు విహరించువాడా! నీకు మంగళము.

3. కాళీయుడను సర్పరాజును చంపి, జనులను రంజింపచేయువాడా! యదుకులాన్ని ప్రకాశింపచేయువాడా! శ్రీకృష్ణా! నీకు మంగళము.

4. మధువు, మురాసురుడు, నరకాసురుడు, మొదలగు రాక్షసులను సంహరించినవాడా! గరుత్మంతునెక్కి దేవతలను రక్షించువాడా! నీకు మంగళము.

5. ప్రపన్నులను సంసారమునుండి తొలగించి మోక్షమును ప్రసాదించిన శ్రీకృష్ణా! నీకు మంగళము.

6. రామావతారమునందు, జనకరాజ పుత్రికయగు సీతాదేవికి ప్రియుడవై, యుద్ధరంగమందు దూషణుడు, రావణుడు మున్నగు దుష్టరాక్షసులను చంపిన శ్రీకృష్ణా! నీకు మంగళము.

7. నల్లని క్రొత్త మేఘమువంటి చక్కదనముగలవాడును, మందర పర్వతమును ధరించినవాడును, శ్రీదేవి ముఖమును గనుగొని ఆనందమును పొందువాడును అగు శ్రీకృష్ణా! నీకు మంగళము.

8. ఓ శ్రీకృష్ణా! మమ్ము నీ పాదపద్మములందు శరణాగతి చేసిన వారినిగా దలపుము. నీకు మంగళము.

9. శ్రీ కృష్ణా! జయదేవ కవి విరచితమగు ఈ మంగళగీతము నీకు సంతోషమును చేకూర్చుగాక!



# అష్టపది - 3

## మాధవోత్సవ కమలాకరము

మన్మథ బాధచే పీడింపబడుతున్న రాధను ఊరడింపదలచి శ్రీకృష్ణుని విహారాలన్నిటిని వర్ణిస్తూ అతని దగ్గరకు వెళ్లమని చెలికత్తె చెప్పిన వాక్యాలను జయదేవుడు వివరిస్తున్నాడు.

### వసన్త రాగము - ఆది తాళము

1. లలిత లవఙ్గలతా పరిశీలన కోమల మలయ సమీరే
మధుకర నికర కరమ్బిత కోకిల కూజిత కుఞ్జకుటీరే.
విహరతి హరి రిహ సరస వసన్తే నృత్యతి
యువతి జనేన సమం సఖి! విరహిజనస్య దురన్తే. ధ్రువమ్.

2. ఉన్మద మదన మనోరథ పథిక వధూజన జనిత విలాపే
అలికుల సంకుల కుసుమసమూహనిరాకుల వకుల కలాపే. ధ్రు.

3. మృగమద సౌరభ రభస వశంవద నవ దళ మాల తమాలే
యువజనహృదయ విదారణ మనసిజ నఖరుచి కింశుకజాలే. ధ్రు.

4. మదన మహీపతి కనకదణ్డరుచి కేసర కుసుమ వికాసే
మిళిత శిలీముఖ పాటల పటల కృతస్మర తూణ విలాసే. ధ్రు.

5. విగళిత లజ్జిత జగదవలోకన తరుణ కరుణ కృత హాసే
విరహి నికృంతన కుంతముఖాకృతి కేతక దంతురితాశే. ధ్రు.

6. మాధవికా పరిమళలలితే నవమాలతి జాతి సుగంధౌ
మునిమనసామపి మోహనకారిణి తరుణాకారణ బంధౌ. ధ్రు.

7. స్ఫురదతిముక్తలతా పరిరంభణ ముకుళిత పులకిత చూతే
బృందావన విపినే పరిసర పరిగత యమునాజల పూతే. ధ్రు.

8. శ్రీజయదేవభణిత మిద ముదయతి హరిచరణ స్మృతి సారం
సరస వసంత సమయ వనవర్ణన మనుగత మదన వికారమ్. ధ్రు.

### తాత్పర్యము

చెలియా!

1. కోమలములైన లవంగతీగలనుండి చల్లని వాయువులు వీస్తున్నాయి. కోయిలలు కుహూకారముతో కూస్తున్నాయి. తుమ్మెదల ఝుంకారములతో పొదరిండ్లు ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ వసంత ఋతువులో బృందావనంలో శ్రీకృష్ణుడు ఇతరగోపికలతో విహరిస్తున్నాడు.

2. ఇతర దేశములకు వెళ్లుటవలన ప్రియురాండ్రహృదయంలో కామమును తుమ్మెదలు ఝుంకారములవల్ల అతిశయింపజేస్తున్నాయి. అటువంటి తుమ్మెదలుగల పూగుత్తులతో విలసిల్లు వకుళవృక్షములచే ప్రకాశించుచున్న నిండు వసంతంలో కృష్ణుడు విహరిస్తున్నాడు.

3. కస్తూరి వాసనలు విరజిమ్మే చిగురుటాకు లతల చీకటి కానుగుచెట్లతో యువతీ యువకుల గుండెలు చీల్చు మదనుని గోళ్లవంటి పూలుగల మోదుగు చెట్లతో చక్కనైన వసంత ఋతువులో కృష్ణుడు విహరిస్తున్నాడు.

4. మన్మథుడను మహారాజు ధరించిన బంగారుఛత్రపు గొడుగులవలె నాగకేసర పుష్పములు చక్కగ వికసించినవి. కుప్పలుగా పడ్డ పాదిరి పూలపై కూడిన తుమ్మెదలు మన్మథుని అంబుల పొదిలా కనబడుతున్నాయి.

5. అడవిలో తెల్లగా పూచిన కరుణ వృక్షాలు మదన శరాహతికి సిగ్గు దీరిన వియోగుల గని పరిహసిస్తున్నట్లున్నాయి. విరహుల గుండెలు బ్రద్దలుచేయు మన్మథుని కుంతమనే ఆయుధమువలె మొగలిపూలు వికసించివున్నవి. అట్టి వసంతంలో కృష్ణుడు విహరిస్తున్నాడు.

6. మాలతీ మాధవీ పూలవాసనలు గుబాళిస్తుంటగా, మునులను సైతం లొంగదీయగల పరిమళము దిక్కుల వెదజల్లుతున్నది. అట్టి వసంతకాలంలో కృష్ణుడు విహరిస్తున్నాడు.

7. బంతిగురివింద తీగలతో చుట్టుకొనబడిన మామిడి చెట్లతో ప్రకాశించు వసంతకాలమందు శ్రీకృష్ణుడు విహరిస్తున్నాడు.

8. హరిచరణాంబుజములను స్మరించుటయే సారముగా గలది, యౌవనవంతులను వశపరచు కొనునది యైన వసంతకాలములోని బృందావనమును శ్రీజయదేవుడు వర్ణిస్తున్నాడు.


AP-3

# అష్టపది - 4

## సామోద దామోదర భ్రమరపదము

రాధకు, ఆమె చెలి చెప్పిన వాక్యములను గీత రూపమున తెలియజేయుచున్నాడు.

### రామక్రియా రాగము - యతితాళము

1. చందన చర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ
కేళి చలన్మణి కుండల మండిత గండయుగ స్మితశాలీ.
హరి రిహ ముగ్ధవధూనికరే - విలాసిని విలసతి కేళిపరే. ధ్రువమ్.

2. పీనపయోధర భారభరేణ హరిం పరిరభ్య సరాగం
గోపవధూ రనుగాయతి కాచి దుదఞ్చిత పంచమరాగమ్.
హరి రిహ ముగ్ధవధూనికరే విలాసిని విలసతి కేళిపరే. ధ్రు.

3. కాఽపి విలాస విలోల విలోచన ఖేలన జనిత మనోజం
ధ్యాయతి ముగ్ధవధూ రధికం మధుసూదన వదన సరోజమ్.
హరి రిహ .................................. కేళిపరే. ధ్రు.

4. కాఽపి కపోలతలే మిలితా లపితుం కమపి శ్రుతిమూలే
కాఽపి చుచుమ్బ నితంబవతీ దయితం పులకై రనుకూలే.
హరి రిహ .................................. కేళిపరే. ధ్రు.

5. కేళికలాకుతుకేన చ కాచి దముం యమునాజల కూలే
మంజుల వంజుల కుంజగతం విచకర్ష కరేణ దుకూలే.
హరి రిహ .................................. కేళిపరే. ధ్రు.

6. కరతల తాళతరళ వలయావళికలిత కలస్వనవంశే
రాసరసే సహనృత్యపరా హరిణా యువతిః ప్రశశంసే.
హరి రిహ .................................. కేళిపరే. ధ్రు.

7. శ్లిష్యతి కామపి చుంబతి కామపి రమయతి కామపి రామాం
పశ్యతి సస్మితచారుతరా మపరా మనుగచ్ఛతి వామామ్.
హరి రిహ .................................. కేళిపరే. ధ్రు.

8. శ్రీ జయదేవ భణిత మిద మద్భుత కేశవ కేళి రహస్యం
బృందావన విపినే లలితం వితనోతు శుభాని యశస్యమ్.
హరి రిహ .................................. కేళిపరే. ధ్రు.

### తాత్పర్యము

1. రాధా! శ్రీకృష్ణుడు తన నల్లనిదేహముపై మంచిగంధం పూసుకొని, పీతాబరంధరించాడు. తులసిమాలను వేసుకొన్నాడు. క్రీడాసమయంలో కదలాడుతున్న చెవిమణికుండలాలతో చిరునవ్వు నవ్వుతూ ముగ్ధలైన గోపికలతో విలాసంగా వున్నాడు.

2. రాధా! ఒకగోపిక మోహమును పట్టజాలక తనబరువైన పాలిండ్లతో శ్రీకృష్ణుని కౌగిలించుకొని, పంచమ స్వరంతో స్వామితో కలసి గానంచేసున్నది.

3. రాధా! ఒక ముద్దరాలు శ్రీకృష్ణుని నేత్రవిలాసమువల్ల మన్మథ వికారంకలిగి మైమరచి మ్రాన్పడి వాని ముఖాన్నే చూస్తున్నది.

4. పెద్దపిరుదులు గల ఒక గోపిక మోహమును భరింపలేక కృష్ణుని చెవిలో యేదో రహస్యం చెప్పే నెపంతో దగ్గరకు చేరి గగురుపాటు చెందేటట్లు చెక్కిలిని ముద్దుపెట్టుకుంటున్నది.

5. రాధా! చూడు! ఒకగోపిక యమునానదియందు జలక్రీడ చేయు కోర్కె కలిగి, ప్రబ్బలి పొదయందు విహరించు శ్రీకృష్ణుని పట్టుబట్టను తనచేతితో బట్టి లాగుచున్నది.

6. ఓ రాధా! ఒక యువతి శ్రీకృష్ణుడు రాసక్రీడ యందుండగా అతని వేణుగానానికి అనుకూలంగా గాజుల చప్పుడు చేస్తూ రాసక్రీడలో నృత్యంచేస్తూ అతని మెప్పు పొందుతున్నది.

7. కృష్ణుడు ఒక కాంతను కౌగలించుకొంటున్నాడు, ఒక భామను ముద్దులాడుతున్నాడు, ఒక కాంతను సంతోషపెడుతున్నాడు, ఒక భామ వెంట బడుతున్నాడు.

8. శ్రీకృష్ణుని అద్భుత రహస్యములను తెలుపునది, కేశవుని కేళిరహస్యములతో అద్భుతమైనది, బృందావనములో లలితమైనది, కీర్తికరమైనది అయిన శ్రీజయదేవుని కవిత శుభముల నిచ్చుగాక !


AP-4

"రాసోల్లాసభరేణ విభ్రమభృతా మాభీరవామభ్రువా
మభ్యర్ణం పరిరభ్య నిర్భర మురః ప్రేమాంధయా రాధయా,
సాధు త్వద్వదనం సుధామయమితి వ్యాహృత్య గీతస్తుతి
వ్యాజా దుత్కటచుంబిత స్మితమనోహారీ హరిః పాతు వః."

తా. గోపికలు రాసక్రీడలయందలి సంతోషంతో సంచరిస్తూ చూస్తున్నారు. ఆ సమయంలో ప్రేమాతిశయంచేత పరవశించిన రాధ ఏలాటి జంకుగొంకులు లేక గాఢంగా శ్రీకృష్ణుణ్ణి కౌగిలించుకొన్నది. 'కృష్ణా! నీముఖం అమృతంతో నిండివున్నది. కాబట్టి నీవు పాడే ప్రతిగీతమూ అమృతమయంగానే ఉంటుంది! ఏదీ అలాంటి పాట ఒకటి వినిపించు!' - అని ప్రశంసిస్తూ, ఆ నెపంతో ఆయన పెదవిని గట్టిగా ముద్దిడుకొంది. అందుకు ఆ గోపాలుడు చిఱునవ్వు 'నవ్వినాడు. అలాంటి ముగ్ధమనోహరమగు చిఱునగవుతో ప్రకాశించు శ్రీహరి మనలను పాలించుగాక!



# ద్వితీయ సర్గము - అక్లేశ కేశవము

## అష్టపది - 5

### మధురిపురత్నకంతిక

**ఘూర్జరీ రాగము - యతి తాళము**

1. సంచరదధర సుధామధురధ్వని ముఖరిత మోహన వంశం
చలిత దృగంచల చంచల మౌలి కపోల విలోల వతంసమ్.
రాసే హరి మిహ విహిత విలాసం
స్మరతి మనో మమ కృత పరిహాసమ్. ధ్రువమ్.

2. చంద్రక చారు మయూర శిఖండక మండల వలయితకేశం
ప్రచురపురందర ధనురనురంజిత మేదుర ముదిర సువేశమ్.
రాసే ......... .......... ........ హాసమ్. ధ్రు.

3. గోపకదంబ నితంబవతీ ముఖ చుంబన లంభితలోభం
బంధుజీవ మధురాధరపల్లవ కలిత దరస్మిత శోభమ్.
రాసే ........ ........... ......... హాసమ్. ధ్రు.

4. విపులపులక భుజపల్లవ వలయిత వల్లవ యువతి సహస్రం
కర చరణోరసి మణిగణ భూషణ కిరణ విభిన్నతమిస్రమ్.
రాసే .............. ................ ........... హాసమ్. ధ్రు.

5. జలదపటల చలదిందు వినిందక చందన బిందు లలాటం
పీనపయోధర పరిసర మర్దన నిర్దయ హృదయ కవాటమ్.
రాసే .............. ................ ........... హాసమ్. ధ్రు.

6. మణిమయ మకర మనోహరకుండల మండితగండ ముదారం
పీతవసన మనుగత ముని మనుజ సురాసుర వరపరివారమ్.
రాసే .............. ................ ........... హాసమ్. ధ్రు.

7. విశద. కదంబతలే మిళితం కలికలుషభయం శమయంతం
మామపి కిమపి తరంగదనంగదృశా మనసా రమయంతమ్.
రాసే .............. ................ ........... హాసమ్. ధ్రు.

8. శ్రీజయదేవ భణిత మతిసుందర మోహన మధురిపురూపం
హరి చరణస్మరణం ప్రతి సంప్రతి పుణ్యవతా మనురూపమ్.
రాసే .............. ................ ........... హాసమ్. ధ్రు.

**తాత్పర్యము**

1. చెలియా! మధురాధరమునుండి వచ్చెడు వేణుగానముతో మనోహరమైన వేణువును ధరించినవాడై, ఒక కంట గోపికలను చూస్తూ, విలాసార్థము చెవియందు ఉంచుకొనిన పుష్పము గండస్థలమందు తాండవమాడుచున్నను లెక్కసేయక విహరిస్తున్నాడు, నాయెడ అనేక అపరాధములు చేసినప్పటికి ఆ శ్రీకృష్ణునే నా మనస్సు కోరుకుంటున్నది.

2. నల్లని వెంట్రుకలపై గుండ్రముగా చుట్టుకొనిన నెమలి పింఛము మేఘాల్లో యింద్ర ధనుస్సులా వుంది. అట్టి శ్రీకృష్ణుడు నాలో నున్నాడు.

3. ఓ చెలి! గోపిముఖచుంబనమునందు మిక్కిలి ఆసక్తి కలవాడు, బంధూకపుష్పమువంటి అధరపల్లవము కలవాడు, చిరునవ్వుతో ప్రకాశించువాడునగు శ్రీకృష్ణునే మనస్సు కోరుచున్నది.

4. అనేకమంది గోపికల కౌగిళ్లతో చుట్టబడినవాడును, కరచరణములందును, వక్షస్థలము నందును ధరించిన భూషణములచే ప్రకాశించుచు చీకటిని పోగొట్టుచున్నవాడునైన ఆ కృష్ణుని నా మనస్సు స్మరించుచున్నది.

5. మేఘములమధ్య కదలాడు చందమామలాగ నుదుటిపై చందన తిలకము ధరించినవాడును, గోపాంగనల కఠినమైన స్తనముల రాపిడికి గట్టిపడిన వక్షస్థలము గలవాడునగు ఆ శ్రీకృష్ణునే నా మనస్సు స్మరించుచున్నది.

6. మణిమండలముతో ప్రకాశించు గండస్థలముకలవాడు, పట్టుపీతాంబరము ధరించినవాడు, నారదాది మహర్షులచే, ఇంద్రాది దేవతలచే సేవింపబడుచున్నవాడునగు ఆ కృష్ణునే నా మనస్సు కోరుచున్నది.

7. నా కొఱకై కదంబచెట్టు మొదట నన్ను కనుగొనుటకై నిలుచున్నవాడును, కలికలుషమును అపహరించువాడును, కామరసముప్పొంగగా చూస్తూ నా మనస్సును అపహరించువాడునగు ఆ శ్రీకృష్ణునే నా మనస్సు కోరుచున్నది.

8. అతిసుందరము, కోమలము అగు శ్రీహరి సౌందర్యాన్ని వర్ణించు ఈ జయదేవ కవి గీతము ఈ కలికాలములోని పుణ్యాత్ములకు వాసుదేవపాదస్మరణకొఱకు తగియున్నది.



# అష్టపది - 6

## అక్లేశ కేశవ మంజరీ తిలకము

### గుణక్రియా రాగము - ఏక తాళము

1. నిభృత నికుంజగృహం గతయా నిశి రహసి నిలీయ వసంతం
చకిత విలోకిత సకలదిశా రతిరభసభరేణ హసంతమ్.
సఖి! హే కేశిమథన ముదారం రమయ మయాసహ
మదన మనోరథ భావితయా సవికారమ్. ధ్రువమ్.

2. ప్రథమసమాగమ లజ్జితయా పటుచాటుశతై రనుకూలం
మృదుమధుర స్మిత భాషితయా శిథిలీకృత జఘన దుకూలమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

3. కిసలయ శయన నివేశితయా చిర మురసి మమైవ శయానం
కృత పరిరంభణ చుంబనయా పరిరభ్య కృతాధరపానమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

4. అలస నిమీలితలోచనయా పులకావలి లలితకపోలం
శ్రమజలసకల కళేబరయా వర మదనమదాదతిలోలమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

5. కోకిల కలరవకూజితయా జితమనసిజ తంత్ర విచారం
శ్లథకుసుమాకుల కుంతలయా నఖ లిఖిత ఘన స్తనభారమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

6. చరణరణిత మణినూపురయా పరిపూరిత సురతవితానం
ముఖర విశృంఖల మేఖలయా సకచగ్రహ చుంబనదానమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

7. రతిసుఖసమయ రసాలసయా దరముకులిత నయనసరోజం
నిస్సహనిపతిత తనులతయా మధుసూదన ముదిత మనోజమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

8. శ్రీజయదేవ భణిత మిద మతిశయ మధురిపు నిధువనశీలం
సుఖ ముత్కంఠిత గోపవధూకథితం వితనోతు సలీలమ్.
సఖి! ............ ............... .............. సవికారమ్. ధ్రు.

### తాత్పర్యము

1. సఖీ! అనేక మన్మథ సంబంధమైన కోర్కెలు వున్నాయి. ఆ వాంఛలన్నీ సఫలమయే విధముగా కృష్ణుడు నాతో రమించునట్లు చేయరాదా? ఔదార్యం కలవాడు, ఎన్నో శృంగారచేష్టలు కలవాడు. ఒకనాడు మేమిద్దరము రహస్య ప్రదేశాన్ని సంకేత స్థానముగా ఏర్పరచుకొని యుంటిమి. నే నక్కడకు పోయి దిక్కులు చూస్తుండగా నన్ను జేరి రతి దేల్చినవాడు ఆ కృష్ణుడే.

2. మొదటి సంగమంలో సిగ్గుతో నున్న నాకు యెన్నో మాటలు జెప్పి బుజ్జగించి, చిరునవ్వుతో నా పీతాంబరాన్ని తొలగించేవాడు.

3. చిగురుటాకుల పానుపుపై నేను పరుండగా నా గుండెలమీదే తాను పరుండి కౌగిలించుకొని చుంబనాదులతో నా యధరమును పానముచేయువాడు.

4. ఓ సఖీ! కనులు మూసుకొని మన్మథావేశంలో వున్న నన్ను చూచి, అతని చెంపలు గగుర్పాటు చెందెను. అలసటతో నా శరీరము తడిసిపోయినది. అతడు కామాతిశయముతో చంచలుడయ్యెను.

5. ఓ సఖీ! భోగానంతరము నేను కోయిల స్వరమువలె కలరవంచేస్తుంటే మన్మథతంత్ర విచారణ చేసేవాడు, అప్పుడు సంభోగవశమున కొప్పువిడిపోయి అందుండి పూలు రాలి చెదిరిన సమయంలో నా వక్షోజాలపై నఖక్షతాలు గావించేవాడు.

6. నా కాలియందెలు మోగేలాగ నాతో రతి సల్పేవాడు, నా నడుంవడ్డాణం జారిన చప్పుడు విని నా కొప్పుబట్టి ముద్దులాడేవాడు.

7. నేను రతిసుఖానంతరం అలసివున్నప్పుడు, పడియుండిన నా శరీరానికి మళ్లా వాంఛ కలిగించేవాడు, అట్టి శ్రీకృష్ణునితో నన్ను కామకేళిని దేల్పించవా! చెలీ!

8. శ్రీకృష్ణుని రహస్య క్రీడలను దెలుపునది, శృంగార విలాసములను దెల్పునది, మిగుల మదనతాపము కలిగిన రాధచే చెలికత్తెతో చెప్పబడినదియు నగు ఈ గీతము అందరకును సౌఖ్యము నిచ్చును.


AP-6

# తృతీయ సర్గము - ముగ్ధమధుసూదనము

## అష్టపది - 7

### ముగ్ధమధుసూదన హంసక్రీడనము

**భూపాల రాగము - ఆది తాళము**

1. మా మియం చలితా విలోక్య వృతం వధూనిచయేన
సాపరాధతయా మయాఽపి న వారితాఽతిభయేన.
హరి హరి! హతాదరతయా ............ సా గతా కుపితేవ. ధ్రువమ్.

2. కిం కరిష్యతి కిం వదిష్యతి సా చిరం విరహేణ
కిం ధనేన జనేన కిం మమ జీవితేన గృహేణ.
హరి .............. .............. కుపితేవ. ధ్రు.

3. చింతయామి తదాననం కుటిలభ్రు కోపభరేణ
శోణపద్మ మివోపరి భ్రమతాఽఽకులం భ్రమరేణ.
హరి .............. .............. కుపితేవ. ధ్రు.

4. తామహం హృది సంగతా మనిశం భృశం రమయామి
కిం వనేఽనుసరామి తా మిహ కిం వృథా విలపామి.
హరి .............. .............. కుపితేవ. ధ్రు.

5. తన్వి! ఖిన్న మసూయయా హృదయం తవాకలయామి
త న్న వేద్మి కుతో గతాఽసి నతేన తేఽనునయామి.
హరి .............. .............. కుపితేవ ధ్రు.

6. దృశ్యసే పురతో గతాగతమేవ మే విదధాసి
కిం పురేవ ససంభ్రమం పరిరంభణం న దదాసి
హరి .............. .............. కుపితేవ. ధ్రు.

7. క్షమ్యతా మపరం కదాపి తవేదృశం న కరోమి
దేహి సుందరి! దర్శనం మమ మన్మథేన దునోమి.
హరి .............. .............. కుపితేవ. ధ్రు.

8. వర్ణితం జయదేవకేన హరే రిదం ప్రవణేన
బిందుబిల్వ సముద్రసంభవ రోహిణీరమణేన.
హరి .............. .............. కుపితేవ. ధ్రు.

**తాత్పర్యము**

1. నేను గోపిపరివేష్టితుడనై యున్నప్పుడు నన్ను చూచిన రాధ అలిగి వెళ్లిపోయింది. నేను అపరాధినిగాబట్టి వెళ్లవద్దని చెప్పలేకపోతిని? నే నేమి చేయుదును?

2. ఆ రాధ విరహంతో ఏమి చేయగలదు? నా ప్రియురాలు రాధలేని నా ధన మెందుకు? నా గృహమేల! నా జీవితమేల?

3. కోపోద్రేకమువల్ల వంకరైన కనుబొమలతో తనపై కమ్ముకొన్న తుమ్మెదలతో చికాకుపడు ఎఱ్ఱతామరవలె నున్న రాధముఖమును తలచుచున్నాను.

4. నే నీ వనములో రాధను వెదుకనేల? ఈ యరణ్యరోదనయేల? రాధ నా మనస్సులోనే ఉందికదా! ఎలాగైనా సంతోషపెట్టగలను.

5. ఓ చెలీ! నాయపరాధమువల్ల చిన్నబోయేవని తలుస్తాను, లేకపోతే యెందులకు అలిగి వెళ్లిపోతావు. నేను నీకు దండంపెడతాను, బ్రతిమాలుకుంటాను, నీప్రవర్తన నాకు తెలియకున్నది.

6. ఓ రాధా! నీవు నాయెదుట కనబడుతున్నావు. అటూ యిటూ తిరుగుతున్నావు కాని మునుపటి రీతి నన్ను కౌగలించుకోవడం లేదు.

7. ఓ చెలీ! నన్ను మన్నించు. ఇలాంటి అపరాధము ఇంకెప్పటికిని చేయను, క్షమింపుము, మన్మథబాధ యందు నాకు నీదర్శన భాగ్యమును ప్రసాదింపుము.

8. బిందుబిల్వ వంశ పారావార రాకాసుధాకరుడును, భక్తుడును అగు జయదేవకవిచే ఈ గీతము రచింపబడినది.



# చతుర్థ సర్గము - స్నిగ్ధ మధుసూదనము

## అష్టపది - 8

### హరివల్లభాశోకపల్లవము

**కర్ణాట రాగము - ఏక తాళము**

1. నిందతి చందన మిందు కిరణ మనువిందతి ఖేద మధీరం
వ్యాళనిలయ మిళనేన గరళమివ కలయతి మలయసమీరమ్.
సా విరహే తవ దీనా మాధవ! మనసిజ
విశిఖ భయాదివ భావనయా త్వయి లీనా. ధ్రువమ్.

2. అవిరళ నిపతిత మదన శరాదివ, భవదవనాయ విశాలం
స్వహృదయమర్మణి వర్మ కరోతి సజలనళినీదళజాలమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

3. కుసుమవిశిఖ శరతల్ప మనల్ప విలాస కలాకమనీయం
వ్రతమివ తవ పరిరంభ సుఖాయ కరోతి కుసుమశయనీయమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

4. వహతి చ వలిత విలోచన జలధర మాననకమల ముదారం
విధుమివ వికట విధుంతుద దంత దళన గళితామృతధారమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

5. విలిఖతి రహసి కురంగమదేన భవంత మసమ శరభూతం
ప్రణమతి మకర మధో వినిధాయ కరేచ శరం నవచూతమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

6. ధ్యానలయేన పురః పరికల్ప్య భవంత మతీవ దురాపం
విలపతి హసతి విషీదతి రోదితి చంచతి ముంచతి తాపమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

7. ప్రతిపదమిదమపి నిగదతి మాధవ! తవ చరణే పతితాఽహం
త్వయి విముఖే మయి సపది సుధానిధిరపి తనుతే తనుదాహమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

8. శ్రీ జయదేవ భణిత మిద మధికం యది మనసా నటనీయం
హరి విరహాకుల వల్లవయువతి సఖీ వచనం పఠనీయమ్.
సా విరహే తవ దీనా ............... త్వయి లీనా. ధ్రు.

**తాత్పర్యము**

యమునాతీరం పొదరింటిలో నిరాశగా ఉన్న శ్రీకృష్ణునితో రాధచెలికత్తె యిలా అంటుంది-

1. శ్రీ కృష్ణా! నీయెడబాటువల్ల రాధపడుతున్నబాధ, మన్మథుని విరిశరాలకు భీతిచెంది, నీ మనసులో దాగుంటున్నది. చందనాన్ని గూడా నిందిస్తున్నది. చందన వృక్షములనుండి వచ్చే మలయమారుతమును విషముగా భావిస్తున్నది.

2. ఓ కృష్ణా! ఆ రాధ తనపై మన్మథుడు గుప్పించుచున్న బాణాలు తన హృదయంలో ఉన్న నీకు తగిలి నీ హృదయాన్ని గాయపరుస్తాయని తన హృదయంపై తామరాకుల కవచాన్ని ధరించింది.

3. నీ కౌగిలింత కోరినదై మన్మథశరాలతో అలంకరించిన కమనీయమైన పూలపాన్పునందు శయనించియున్నది.

4. ఓ కృష్ణా! నీ యెడబాటుచే రాధ కన్నులనెడి మేఘములనుండి కన్నీళ్లు ధారగా కురుస్తూ వుండగా రాహువు కొరికిన చంద్రబింబమువంటి యామె ముఖకమలమునుండి అమృతము ధారగా వర్షిస్తున్నట్లు అనిపిస్తున్నది.

5. ఓ కృష్ణా! రాధ యేకాంతమునందు నిన్ను మన్మథునిగా చిత్రిస్తున్నది. వాహనముగా మొసలిని, చేతిలో బాణముగా లేతమామిడి చిగురును వ్రాసి, ఆ విగ్రహమును గాంచి, ఓ మన్మథుడా! నన్నుబాధించకు - అని ప్రార్థిస్తున్నది.

6. ఓ గోవిందా! రాధ భరింపరాని ఆవేదనతో నీవు తన ముందున్నట్లు తలంచి, నవ్వుచున్నది, విషాదము పొందుచున్నది, ఏడ్చుచున్నది, నిలిచిన చోట నిలువకున్నది, నిన్ను తలస్తూ తన తాపాన్ని విస్మరింప యత్నిస్తున్నది.

7. ఓ గోవిందా! నీ చరణాలను ఆశ్రయిస్తాను. నీవు దూరమగుటచే చంద్రుడు నా శరీరాన్ని దహిస్తున్నాడు. అని తనలో తాను అనుకొంటూ నిన్నే ధ్యానిస్తున్నది.

8. ఓ శ్రీవైష్ణవులారా! శ్రీజయదేవకవి రచించిన యీ కీర్తన మనసులో నుంచదగినది. శ్రీకృష్ణవిరహముచే దహించు రాధయొక్క చెలికత్తియ చెప్పిన మాటలను వినుడు.



# అష్టపది - 9

## స్నిగ్ధమధుసూదన రాసావలయము

### దేశాక్షరి రాగము - ఏక తాళము

1. స్తనవినిహిత మపి హార ముదారం
సా మనుతే కృశతనురివ భారమ్.
రాధికా కృష్ణ! రాధికా
రాధికా తవ విరహే కేశవ! ధ్రువమ్.

2. సరసమసృణ మపి మలయజపంకం
పశ్యతి విషమివ వపుషి సశంకమ్.
రాధికా ...................... కేశవ! ధ్రు.

3. శ్వసితపవన మనుపమ పరిణాహం
మదనదహన మివ వహతి సదాహమ్.
రాధికా! ...................... కేశవ! ధ్రు.

4. దిశి దిశి కిరతి సజలకణ జాలం
నయన నలిన మివ విగళిత నాళమ్.
రాధికా! .................. కేశవ! ధ్రు.

5. నయన విషయమపి కిసలయతల్పం
కలయతి విహితహుతాశన కల్పమ్.
రాధికా! ...................... కేశవ! ధ్రు.

6. త్యజతి న పాణితలేన కపోలం
బాలశశిన మివ సాయ మలోలమ్.
రాధికా! .................. కేశవ! ధ్రు.

7. హరి రితి హరి రితి జపతి సకామం
విరహ విహిత మరణేన నికామమ్.
రాధికా! ................ కేశవ! ధ్రు.

8. శ్రీ జయదేవ భణితమితి గీతం
సుఖయతు కేశవ పద ముపనీతమ్.
రాధికా! ................ కేశవ! ధ్రు.

### తాత్పర్యము

1. ఓ కృష్ణా! రాధ నీ వియోగమువలన కృశించినది. చెలికత్తెచే తన స్తనములపై ఉంచబడిన ముత్యాలహారాన్నిగూడా యెంతో భారంగా తలస్తున్నది.

2. ఓ కృష్ణా! శరీరముపై పూసిన మంచిగంధపు లేపనమునుగూడా విషంగా భావిస్తున్నది.

3. ఓ కృష్ణా! తన నిట్టూర్పునే నీ యెడబాటున మదనాగ్నిగా భావిస్తున్నది.

4. ఓ కృష్ణా! రాధ మిక్కిలి దుఃఖముచే కాడలూడిన కమలములవలె కన్నీటితో నిండిన నేత్రములతో మాటి మాటికి ప్రతిదిక్కునూ చూస్తున్నది.

5. ఓ కృష్ణా! ఆ రాధ సాయంకాలపు చంద్రునివలె నున్న తన చెక్కిలిపై చేయి చేర్చుకొని యెప్పటికిని కదలకున్నది.

6. ఓ కృష్ణా! ఆ రాధ చిగురుటాకుల శయ్యను అగ్నిశయ్యతో సమానంగా భావిస్తున్నది.


7. ఓ కృష్ణా! ఆ రాధ వియోగ బాధతో మరణించుదానివలె-హరి! హరీ!-యని జపించుచున్నది.

8. కేశవుని పదములకు సమర్పించిన ఈ జయదేవకవి గీతము శ్రోతలకు, గాయకులకు సౌఖ్యాన్ని ప్రసాదించునుగాక!



"సా రోమాంచతి సీత్కరోతి విలపత్యుత్కంపతే తామ్యతి
ధ్యాయ త్యుద్భ్రమతి ప్రమీలతి పత త్యుద్యాతి మూర్ఛత్యపి,
ఏతావత్యతనుజ్వరే వరతను ర్జీవే న్న కిం తే రసాత్
స్వర్వైద్యప్రతిమ! ప్రసీదసి యది త్యక్తో ఽన్యథా హస్త కః."

తా. ఓ కృష్ణా! ఆ రాధ ఇప్పుడు మన్మథతాపంతో మిగుల పరితపిస్తూవుంది. ఆమె విరహదశలను ఏమని వర్ణింపగలను? ఒకమారు గగుర్పాటు చెందుతూవుంది. వణుకుతూవుంది. ఇటునటు సంచరిస్తూవుంది. మరొకమారు కన్నులు మూసికొని చతికిలబడుతుంది. మూర్ఛిల్లుతున్నది. మరల లేస్తూవుంది. ఇలాంటి క్లిష్టసమయంలో దేవవైద్యునివంటివాడవగునీవే ప్రసన్నుడవై, తీవ్రమగు మదనజ్వరంనుండి ఆమెను బ్రతికించాలి!



# పంచమ సర్గము - సాకాంక్ష పుండరీకాక్షము

## అష్టపది - 10

### హరిసముదయ గరుడపదము

**పంతువరాళి రాగము - రూపక తాళము**

1. వహతి మలయ సమీరే మదన ముపనిధాయ
స్ఫుటతి కుసుమనికరే విరహి హృదయదళనాయ.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ......... రాధే! ధ్రువమ్.

2. దహతి శిశిర మయూఖే మరణ మనుకరోతి
పతతి మదన విశిఖే విలపతి వికలతరోఽతి.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

3. ధ్వనతి మధుపసమూహే శ్రవణ మపిదధాతి
మనసి చలిత విరహే నిశినిశి రుజ ముపయాతి.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

4. వసతి విపినవితానే త్యజతి లలిత ధామ
లుఠతి ధరణిశయనే బహు విలపతి తవ నామ.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

5. రణతి పికసమవాయే ప్రతిదిశ మనుయాతి
హసతి మనుజనిచయే విరహ మపలపతి నేతి.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

6. స్ఫురతి కలరవరావే స్మరతి మణిత మేవ
తవ రతి సుఖ విభవే గణయతి సుగుణ మతీవ.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

7. త్వదభిధ శుభదమాసం వదతి నరి శృణోతి
తమపి జపతి సరసం యువతిషు న రతి ముపైతి.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

8. భణతి కవి జయదేవే విరహ విలసితేన
మనసి రభసవిభవే హరి రుదయతు సుకృతేన.
తవ విరహే వనమాలీ, సఖి! సీదతి ................ రాధే! ధ్రు.

**తాత్పర్యము**

1. ఓ చెలీ రాధా! మన్మథుని సహాయముతో మలయమారుతము వీస్తుండగా విరహిజనులు బాధపడేటట్లు పుష్పములు వికసించుచుండగా నీ వియోగముతో శ్రీకృష్ణుడెంతో బాధపడుతున్నాడు.

2. ఓ రాధా! చంద్రుడు తనచల్లని కిరణాలచేత హింసిస్తుండగా శ్రీకృష్ణుడు మృత్యువును అనుసరిస్తున్నాడు. మదన బాణములు పైన పడుతూవుంటే వికల హృదయుడై విలపిస్తున్నాడు.

3. ఓ రాధా! తుమ్మెదలగుంపు ఝుమ్మని ఝుంకారములు చేస్తుండగా శ్రీకృష్ణుడు తన రెండు చెవులను మూసుకొంటున్నాడు. ప్రతిరాత్రి వియోగ భారాన్ని తలచుకొని వ్యథ నొందుతున్నాడు.

4. ఓ రాధా! ప్రియురాలా! అని శ్రీకృష్ణుడు అరణ్యములందే తిరుగుతున్నాడు, మనోహరమగు తన గృహమును వదలిపెట్టినాడు. ఎల్లప్పుడూ భూశయ్యయందే పొరలాడుతున్నాడు.

5. ఓ రాధా! శ్రీకృష్ణుడు కోకిలగుంపు కూయగనే ఆ ధ్వనిని భరింపలేక ప్రతిదిక్కునకు పరుగెత్తుతున్నాడు. అది చూచి జనం నవ్వితే, ఏమియులేదని, తన విరహాన్ని దాచప్రయత్నిస్తున్నాడు.

6. ఓ రాధా! ఆ కృష్ణుడు పావురాళ్ల ధ్వని వినిపిస్తుంటే నీతో తాను జరిపిన రతిధ్వనులు జ్ఞాపకం చేసుకొంటున్నాడు. రతిసుఖ వైభవంలోని నీ గుణమును ఎక్కువగా మెచ్చుకొంటున్నాడు.

7. వైశాఖ మాసాన్ని ప్రజలు రాధామాసమని చెప్పుకుంటూవుంటే ఆ మాసాన్ని మాటిమాటికి స్మరిస్తూ, శ్రీకృష్ణుడు అన్యకాంతలను కోరుకోలేదు.

8. వాసుదేవుని విరహవిలాసం జయదేవకవి చెప్పగా విని కీర్తించి సంతోషించేవారి మదిలో శ్రీహరి యెల్లప్పుడు నిల్చుగాక !


AP-10
MURALI KRISHNA RAO

# అష్టపది - 11

## సాకాంక్ష పుండరీకాక్షోత్కంఠామధురము

### ఘూర్జరీ రాగము - ఏక తాళము

1. రతి సుఖసారే గత మభిసారే మదన మనోహర వేశం
నకురు నితంబిని! గమన విలంబన మనుసర తం హృదయేశమ్.
ధీర సమీరే యమునాతీరే వసతి వనే వనమాలీ
గోపీ పీన పయోధర మర్దన చంచల కరయుగశాలీ. ధ్రువమ్.

2. నామ సమేతం కృతసంకేతం వాదయతే మృదువేణుం
బహుమనుతే నను తే తనుసంగత పవనచలితమపి రేణుమ్.
ధీర సమీరే ............ ............... యుగశాలీ. ధ్రు.

3. పతతి పతత్రే విచలతి పత్రే శంకిత భవదుపయానం
రచయతి శయనం సచకిత నయనం పశ్యతి తవపంథానమ్.
ధీర సమీరే ........... ................. యుగశాలీ. ధ్రు.

4. ముఖర మధీరం త్యజ మంజీరం రిపుమివ కేళిషు లోలం
చల సఖి! కుంజం సతిమిర పుంజం శీలయ నీలనిచోళమ్.
ధీర సమీరే ........... ................. యుగశాలీ. ధ్రు.

5. ఉరసి మురారే రుపహిత హారే ఘన ఇవ తరళబలాకే
తటిదివ పీతే! రతి విపరీతే రాజసి సుకృత విపాకే.
ధీర సమీరే ........... ................. యుగశాలీ. ధ్రు.

6. విగళిత వసనం పరిహృత రశనం ఘటయ జఘన మపిధానం
కిసలయ శయనే పంకజనయనే నిధిమివ హర్షనిదానమ్.
ధీర సమీరే ........... ................. యుగశాలీ. ధ్రు.

7. హరి రభిమానీ రజని రిదానీ మియమపి యాతి విరామం
కురు మమ వచనం సత్వర రచనం పూరయ మధురిపు కామమ్.
ధీర సమీరే ........... ................. యుగశాలీ. ధ్రు.

8. శ్రీ జయదేవే కృతహరిసేవే భణతి పరమరమణీయం
ప్రముదిత హృదయం హరి మతి సదయం నమత సుకృత కమనీయమ్.
ధీర సమీరే ........... ................. యుగశాలీ. ధ్రు.

### తాత్పర్యము

1. ఓ రాధా! గోపీకుచమర్దనమునందు మిక్కిలి ఆసక్తిగల శ్రీకృష్ణుడు చల్లని పిల్లవాయువులు వీస్తున్న యమునా తీరమునందు నివసించియున్నాడు. కాబట్టి ఆ సంకేతస్థానానికి వెళ్లమని ఆమె చెలి ప్రోత్సహిస్తున్నది.

2. ఓ రాధా! శ్రీకృష్ణుడు నీ నామసమేతమైన గానమును వేణువుతో పాడుతూ తానున్న సంకేతస్థలాన్ని తెలియపరుస్తున్నాడు. నీ శరీరాన్ని తాకి వచ్చే రేణువులను కూడా యెంతో గొప్పగా భావిస్తున్నాడు.

3. ఓ రాధా! కృష్ణుడు వనమందు పక్షి రెక్క పడినను చెట్టునందు ఆకు కదిలిననూ నీవే వస్తున్నావని శంకిస్తూ శయ్యను సరిజేయుచున్నాడు. నీ కొఱకు యెదురుచూస్తున్నాడు.

4. ఓ రాధా! రతి సమయంలో కదలి ధ్వనులుచేయు నీ కాలియందెలను శత్రువులుగా భావించి తీసివేయుము, నల్లని దుప్పటి కప్పుకొని అంధకారబంధురమగు పొదరింటికి పొమ్ము.

5. ఓ రాధా! నీ పుణ్యపరిపాకమైన పురుషాయితము సల్పునపుడు నీ మెడలోని తెల్లని ముత్యాలహారము నల్లని కృష్ణుని వక్షముపై పడుతుంటే అతని వక్షస్థలం తెల్లని కొంగలున్న నల్లని మేఘములా ప్రకాశిస్తున్నది.

6. తామరలకంటె బాగైన కనులుగల రాధా! శ్రీకృష్ణుని దర్శన మాత్రముననే జారిపోయిన చీరతో తీసివేసిన మొలనూలుతో నగ్నమైన నీ శరీరాన్ని చిగురుటాకుల శయ్య నుంచుము.

7. ఓ రాధా! శ్రీకృష్ణుడు యెంతో అభిమానం కలవాడు. ఇంకా ఆలస్యంచేయకు. రాత్రి గడిచి పోతుంది. త్వరగావెళ్లు. స్వామి నీ కోరిక తీరుస్తాడు.

8. ఓ వైష్ణవులారా! హరి నర్పించే జయదేవకవి మనోహరంగా కీర్తించే కీర్తనలను మనః స్ఫూర్తిగా గానముచేసి హరికి నమస్కారము చెయ్యండి!



# షష్ఠ సర్గము - ధన్య (ధృష్ట) వైకుంఠము

## అష్టపది - 12

### ధన్య (ధృష్ట) వైకుంఠ కుంకుమము

### గుణకరీ రాగము - రూపక తాళము

1. పశ్యతి దిశిదిశి రహసి భవంతం
త్వ దధర మధుర మధూని పిబంతమ్.
నాథ! హరే! జగన్నాథ! హరే!
సీదతి రాధా వాసగృహే. ధ్రువమ్.

2. త్వదభిసరణ రభసేన వలంతీ
పతతి పదాని కియంతి చలంతీ.
నాథ! .................... గృహే. ధ్రు.

3. విహిత విశద బిసకిసలయ వలయా
జీవతి పరమిహ తవ రతి కలయా.
నాథ! .................... గృహే. ధ్రు.

4. ముహు రవలోకిత మండనలీలా
మధురిపు రహమితి భావన శీలా.
నాథ! .................... గృహే. ధ్రు.

5. త్వరిత ముపైతి న కథ మభిసారం
హరి రితి వదతి సఖీ మనువారమ్.
నాథ! .................... గృహే. ధ్రు.

6. శ్లిష్యతి చుంబతి జలధరకల్పం
హరి రుపగత ఇతి తిమిర మనల్పమ్.
నాథ! .................... గృహే. ధ్రు.

7. భవతి విలంబిని విగళిత లజ్జా
విలపతి రోదితి వాసకసజ్జా.
నాథ! .................... గృహే. ధ్రు.

8. శ్రీ జయదేవకవే రిద ముదితం
రసికజనం తనుతా మతి ముదితమ్.
నాథ! .................... గృహే. ధ్రు.

### తాత్పర్యము

1. ఓ జగన్నాథా! స్వామీ! ఓ కృష్ణా! రాధ ఒక రహస్యమైన పొదరింటిలో మిక్కిలి బాధపడుతూవుంది. రహస్యంగా అన్యభామల మోవితేనెలు పానము చేయు నిన్నే తలస్తున్నది.

2. ఓ కృష్ణా! నీ దగ్గరకు రాదలచి అత్యంతోత్సాహముతో బయలుదేరి కొంత దూరము వచ్చి విరహవేదనచే నడువలేక అడుగులు తడబడగా నేలపై పడుచున్నది.

3. ఓ శ్రీకృష్ణా! రాధ మదన సంతాపశమనార్థమై లేతతామర తూడులు కంకణములుగా ధరించి, నీతో గతములో గడచిన రతిక్రియలను జ్ఞాపకముచేసుకుంటూ అడవిలో బ్రతుకుతున్నది.

4. ఓ శ్రీకృష్ణా! రాధ చక్కగా ఆభరణములను ధరించుకొని నీ రూపమును పొంది, తన ఆభరణాలను తానే చూచుకొంటున్నది, తననే నిన్నుగా భావించి కాలక్షేపం చేస్తున్నది.

5. ఓ సఖీ! తాను చెప్పిన సంకేత స్థానమునకు కృష్ణుడు రాలేదేమి? - అని రాధ చెలికత్తెను మాటి మాటికి అడుగుతున్నది.

6. ఓ కృష్ణా! రాధ నీకోసము బయలుదేరి పొదరింటి ద్వారమునందు మేఘమువలె నున్న గాఢాంధకారమును చూచి నీవు వచ్చావని కౌగలించుకొంటున్నది.

7. ఓ కృష్ణా! రాధ నీకోసము అలంకరించుకొని సంకేత స్థలమునందున్నది. నీ ఆలస్యాన్ని భరించలేక, విలపించుచున్నది.

8. శ్రీ జయదేవకవి విరచితమగు ఈ గీతము రసిక జనులకు ఆనందమును చేకూర్చుగాక!



# సప్తమ సర్గము - నాగర నారాయణము

## అష్టపది - 13

### నాగర నారాయణ రాసావలయము

**మాళవ రాగము - యతి తాళము**

1. కథిత సమయేఽపి హరి రహహ న యయౌ వనం
మమ విఫల మిద మమల రూపమపి యౌవనమ్.
యామి హే! క మిహ శరణం
సఖీజన వచనవంచితాఽహమ్. ధ్రువమ్.

2. యదనుగమనాయ నిశి గహనమపి శీలితం
తేన మమ హృదయ మిద మసమశర కీలితమ్.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

3. మమ మరణమేవ వర మతివితథ కేతనా
కిమితి విషహామి విరహానల మచేతనా.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

4. మా మహహ! విధురయతి మధుర మధుయామినీ
కాఽపి హరి మనుభవతి కృత సుకృత కామినీ.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

5. అహహ! కలయామి వలయాది మణిభూషణం
హరి విరహ దహన వహనేన బహుదూషణమ్.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

6. కుసుమ సుకుమారతను మతనుశరలీలయా
స్రగపి హృది హంతి మా మతి విషమశీలయా.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

7. అహ మిహ హి నివసామి నవిగణిత వేతసా
స్మరతి మధుసూదనో మామపి న చేతసా.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

8. హరిచరణ శరణ జయదేవకవి భారతీ
వసతు హృది యువతిరివ కోమలకలావతీ.
యామి ........................ వంచితాఽహమ్. ధ్రు.

**తాత్పర్యము**

1. అయ్యో దైవమా! నే నేమి చేయవలయును? అనుకొన్న సమయానికి శ్రీకృష్ణుడు బృందావనానికి రాలేదు. నా రూపం, జవ్వనం, అందం అన్నీ వ్యర్థం, అతనితో వ్యవహరింపని యీ తనువేల? సఖీజనుల మాటలవలన వంచింపబడ్డాను, ఈ యడవిలో ఎవరిని శరణు కోరుకొంటాను?

2. రాత్రివేళ గోపాలుణ్ని వెదికాను. నా స్వామి రాకపోవడంవలన నా హృదయంలో మన్మథబాణాలు గ్రుచ్చుకుంటున్నవి.

3. నా కృష్ణుడులేని చోట నేను అచేతనంగా విరహాగ్నిని భరిస్తూ ఎలా వుండగలను? అంతకంటే మరణమే మేలు.

4. ఈ వసంతరాత్రులు నన్నెంతో బాధపెట్టుచున్నవి. ఎవతెయో కాముకురాలు శ్రీకృష్ణునితో శృంగారకేళి అనుభవించుచున్నది.

5. ఈ విరహాగ్నిలో దహింపబడుతున్న నాకు ఈ వలయాది మణిభూషణములు వ్యర్థములు.

6. నా హృదయముపై అలంకారార్థమై ధరించిన పుష్పమాల మిక్కిలి విషమ స్వభావంగల మన్మథబాణమువలె నా శరీరాన్ని బాధిస్తున్నది.

7. నేను విరహోద్దీపకములగు ఈ ప్రబ్బలి చెట్లనుగూడ లెక్కింపక యీ పొదరింటిలో నివసించియున్నాను. కాని యీ శ్రీకృష్ణుడు నన్ను తన మనస్సులోనైనను తలంపకున్నాడు.

8. శ్రీకృష్ణుని చరణములే శరణముగాగల భక్తుడైన జయదేవుడను కవి రచించిన యీ గీతము కోమలాంగములు గలిగి అఱువది నాలుగు కళలు నేర్చిన జవరాలివలె హరిభక్తుల హృదయములందు నివసించును గాక!



# అష్టపది - 14

## హరి రమిత చంపక శేఖరము

### సారంగ రాగము - త్రిపుట తాళము
### వసంత రాగము - యతి తాళము

1. స్మర సమరోచిత విరచిత వేశా
గళిత కుసుమదర విలుళితకేశా.
కాఽపి మధురిపుణా
విలసతి యువతి రత్యధికగుణా. ధ్రువమ్.

2. హరి పరిరంభణ వలిత వికారా
కుచకలశోపరి తరళిత హారా.
కాఽపి .................... గుణా. ధ్రు.

3. విచలదలక లలితానన చంద్రా
తదధర పానరభసకృత తంద్రా.
కాఽపి .................... గుణా. ధ్రు.

4. చంచలకుండల దలిత కపోలా
ముఖరిత రశన జఘనగతి లోలా.
కాఽపి .................... గుణా. ధ్రు.

5. దయిత విలోకిత లజ్జిత హసితా
బహువిధ కూజిత రతిరస రసితా.
కాఽపి .................... గుణా. ధ్రు.

6. విపుల పులక పృథు వేపథు భంగా
శ్వసిత నిమీలిత వికస దనంగా.
కాఽపి .................... గుణా. ధ్రు.

7. శ్రమజలకణ భర సుభగ శరీరా
పరిపతితోరసి రతి రణ ధీరా.
కాఽపి .................... గుణా. ధ్రు.

8. శ్రీజయదేవ భణిత హరి రమితం
కలి కలుషం జనయతు పరిశమితమ్.
కాఽపి .................... గుణా. ధ్రు.

### తాత్పర్యము

1. శ్రీకృష్ణుని తీసుకురాకుండానే విషాదంతో నోటినుండి మాట వెలువడనిదై చెలికత్తె రాగా, ఆమెను చూచి రాధ శ్రీకృష్ణుడు మరొక గోపికతో రహస్యక్రీడయందున్నాడని శంకించి యిట్లు భావించుచున్నది - నాకంటే ముందర ఒక జవరాలు రతియోగ్యమైన వేషము వేసికొని కృష్ణుని లోబరచుకొని, కొప్పువీడి, యందు పూలు రాలునట్లు విపరీత సరసము ఆచరిస్తూ కృష్ణునితో శృంగార విలాసాలు అనుభవిస్తున్నది.

2. ఆ కామిని శ్రీకృష్ణుని గట్టిగా కౌగలించుకొని ముత్యాల హారము తన కుచములపై కదలుతుండగా పురుషాయితము నొనర్చుచున్నది.

3. ఆ యువతి ముఖ చంద్రునియందు ముంగురులు తాండవమాడుచుండగా శ్రీకృష్ణుని అధరామృతమును పానముచేయుచు కన్నులు మూసుకొనుచున్నది.


4. ఆ యువతి రతి వేగముచే చలిస్తున్న కర్ణాభరణాలు యెగిరి మాటికి చెక్కిళ్లను గొట్టుకొనుచుండగా, మొలనూలు గణగణ మోగుచుండగా జఘనమును ద్రిప్పుచూ పురుషాయితము నొనర్చుచున్నది.

5. ఆ యువతి క్రింద స్త్రీపలె బరుండిన శ్రీకృష్ణుని జూచి లజ్జ జెందుచూ చిరునవ్వుతో కృష్ణునితో క్రీడించుచున్నది.

6. ఆ తరుణి సంతోషాతిశయమువలన రోమాంచములు తరంగములవలె పదేపదే బయలు వెడలుచుండగా మిగుల కంపమును పొందుతున్నది. రత్యాయాసమువల్ల నిట్టూర్పులు విడుచుచూ ఆనందాతిశయమున కనులు మూసుకొని శ్రీకృష్ణునితో క్రీడించుచున్నది.

7. ఆ యువతి రతి శ్రమవలన కలిగిన స్వేదబిందువులచే శరీరము మిక్కిలి అందముగా కనబడుతున్నది. రత్యాయాసమువల్ల అలసి స్వామి వక్షస్థలముపై సొలిపోయినది.

8. రాధద్వారా జయదేవకవి వర్ణించిన గోపాలుని రతి విలాసములు కలియుగకాలుష్యాన్ని ఉపశమింపజేయుగాక!



# అష్టపది - 15

## హరి రస మన్మథ తిలకము

### ఘూర్జరీ రాగము - ఏక తాళము

1. సముదిత మదనే రమణీ వదనే చుంబన లలితాధరే
మృగమదతిలకం లిఖతి సపులకం మృగమివ రజనీకరే.
రమతే యమునా పులినవనే - విజయీ మురారి రధునా. ధ్రువమ్.

2. ఘనచయ రుచిరే రచయతి చికురే తరళిత తరుణాననే
కురవక కుసుమం చపలా సుషమం రతిపతి మృగకాననే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

3. ఘటయతి సుఘనే కుచయుగ గగనే మృగమదరుచి రూషితే
మణిసర మమలం తారకపటలం నఖపద శశిభూషితే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

4. జితబిస శకలే మృదుభుజ యుగళే కరతలనళినీదళే
మరకత వలయం మధుకరనిచయం వితరతి హిమశీతలే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

5. రతిగృహ జఘనే విపులాపఘనే మనసిజ కనకాసనే
మణిమయ రశనం తోరణ హసనం వికిరతి కృతవాసనే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

6. చరణకిసలయే కమలానిలయే నఖమణిగణ పూజితే
బహిరపవరణం యావక భరణం జనయతి హృది యోజితే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

7. రమయతి సుదృశం కామపి సుభ్రుశం ఖల హలధర సోదరే
కి మఫల మవసం చిర మిహ విరసం వద సఖి! విటపోదరే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

8. ఇహ రసభణనే కృత హరిగుణనే మధురిపు పద సేవకే
కలియుగ చరితం న వసతు దురితం కవినృప జయదేవకే.
రమతే ........................ మురారి రధునా. ధ్రు.

### తాత్పర్యము

1. ఓ చెలీ! శ్రీకృష్ణుడు ఇప్పుడు యమునానది యిసుక తిన్నెలచే అందమైన వనమందు ఒక రమణీ మణితో క్రీడిస్తున్నాడు. ఆ రమణీమణి అధరాన్ని చుంబనముచేయుచున్నాడు. కామరసము తాండవమాడు ముఖపద్మమందు చంద్రునియందు లేడివలె అందముగా నుండు కస్తూరి తిలకమును దిద్దుచున్నాడు.

2. సఖీ! శ్రీకృష్ణుడు యువకులకు మోహము కలిగించు మన్మథుడనే మృగము తిరుగు అరణ్యమువంటి తన ప్రియురాలి కొప్పునందు మెరపువంటి గోరింటపూవును అలంకరిస్తున్నాడు.

3. ఓ చెలీ! శ్రీకృష్ణుడు కస్తూరి పంకముయొక్క కాంతిచే వ్యాపించి నఖక్షతములచే ప్రకాశించుచుండు ఆ యువతి చందోయియందు కస్తూరివలె నల్లనై అనేక మేఘములు గలిగి చంద్రునిచే నొప్పారు ఆకసమునందు నక్షత్రమాలిక ప్రకాశించునట్లుగా రతనాల హారాన్ని అలంకరిస్తున్నాడు.

4. ఓ సఖీ! ఆమె భుజములు తామరతూడులవలె ఉన్నాయి. అట్టి కోమలములగు ఆ యువతి భుజములకు మరకతమణి కంకణములను తొడుగుచున్నాడు.

5. ఓ సఖీ! మిగుల విశాలమగు ఆకృతిగలిగి మన్మథుని బంగారు సింహాసనమువలె ప్రకాశించుచున్న రతిగృహమైన ఆ యువతి జఘన ప్రదేశమునందు శ్రీకృష్ణుడు రతనాల మొలనూలనెడు తోరణమును కట్టుచున్నాడు.

6. శ్రీకృష్ణుడు లక్ష్మికి నిలయమైన గోరులనెడు మణులచే నలంకరింపబడి, తన హృదయమునందు ఉంచుకొనబడిన ఆ యువతి పాదములకు పై పూతగా లత్తుకను పూస్తున్నాడు.

7. గోపాలుడు నన్ను వదలి అందమైన నేత్రములు గల ఒకానొక యువతిని తలుస్తూవుంటే నేను ఆ గోపాలుని కోసం ఈ పొదరింట్లో యెదురుచూడడం నిష్ప్రయోజనం చెలీ!

8. శృంగారరసభరితమై రసవత్తరమైన పదజాలముతో నున్న యీ గీతము ద్వారా గుణకీర్తన చేసే శ్రీకృష్ణ పాదసేవకుడైన జయదేవకవికి కలియుగ పాపాలేవీ అంటకుండుగాక!



"సముదితమదనే రమణీవదనే చుంబన లలితాధరే
మృగమద తిలకం లిఖతి సపులకం మృగమివ రజనీకరే.
రమతే యమునా పులినవనే - విజయీ మురారి రధునా. ధ్రువమ్."




"ఘనచయ రుచిరే రచయతి చికురే తరళిత తరుణాననే
కురవక కుసుమం చపలా సుషమం రతిపతి మృగ కాననే.
రమతే ............ .................. ............. మురారి రధునా."




"ఘటయతి సుఘనే కుచయుగ గగనే మృగమదరుచి రూషితే
మణివర మమలం తారక పటలం నఖపద శశి భూషితే.
రమతే .......... ............... .............. మురారి రథునా."



"రతిగృహ జఘనే విపులాపఘనే మనసిజ కనకాసనే
మణిమయ రశనం తోరణ హసనం వికిరతి కృతవాసనే.
రమతే ............... ............... .............. మురారి రదునా."



"చరణ కిసలయే కమలానిలయే నఖమణి గణపూజితే
బహి రపవరణం యావక భరణం జనయతి హృది యోజితే.
రమతే ........... ................ .............. మురారి రధునా."

# అష్టపది - 16
## నారాయణ మదనాయాసము

### దేశవరాళి రాగము - రూపక తాళము

1. అనిల తరళ కువలయ నయనేన
తపతి న సా కిసలయ శయనేన.
సఖి! యా రమితా వనమాలినా
సఖి! యా రమితా వనమాలినా. ధ్రువమ్.

2. వికసిత సరసిజ లలితముఖేన
స్ఫుటతి న సా మనసిజ విశిఖేన.
సఖి! .......................... మాలినా. ధ్రు.

3. అమృత మధుర మృదుతర వచనేన
జ్వలతి న సా మలయజ పవనేన
సఖి! .......................... మాలినా. ధ్రు.

4. స్థలజలరుహ రుచి కరచరణేన
లుఠతి న సా హిమకర కిరణేన.
సఖి! .......................... మాలినా. ధ్రు.

5. సజల జలద సముదయ రుచిరేణ
దళతి న సా హృది విరహభరేణ.
సఖి! .......................... మాలినా. ధ్రు.

6. కనక నికష రుచి శుచివసనేన
శ్వసతి న సా పరిజన హసనేన.
సఖి! .......................... మాలినా. ధ్రు.

7. సకల భువనజన వరతరుణేన
వహతి న సా రుజ మతి కరుణేన.
సఖి! .......................... మాలినా. ధ్రు.

8. శ్రీజయదేవ భణిత వచనేన
ప్రవిశతు హరిరపి హృదయ మనేన.
సఖి! .......................... మాలినా. ధ్రు.

### తాత్పర్యము

1. ఓ చెలీ! గాలితో కదలాడే నల్లకలువలవంటి కనులుగల శ్రీకృష్ణునిచే ఏ యువతి రమింపబడుతున్నదో ఆయువతి చివురుల సెజ్జపై పడి పరితాపము నొందదు.

2. ఓ చెలీ! వికసించిన తామర పుష్పములవలె నున్న కన్నులుగల శ్రీకృష్ణునితో రమించిన వనిత మన్మథ బాణాలకు బాధనొందదు కదా.

3. ఓ చెలీ! అమృతోపమానమైన తియ్యని మృదువాక్యములుగల శ్రీకృష్ణునితో రమించిన వనితను మలయమారుతము బాధించదు.

4. ఓ చెలీ! మెట్టదామరల కాంతితో నున్న కరచరణాలు గల మధుసూదనునితో రమించిన యువతి చంద్రకిరణాలకు తాళలేక క్రిందపడి పొరలాడదు గదా?

5. ఓ చెలీ! వర్షకాలపు మేఘమువలె నల్లని రంగు గల గోవిందునితో కామసుఖమును పొందిన యువతి విరహాతిశయముచే బాధపడదు కదా?

6. చెలీ! కాంచన వర్ణముగల పరిశుద్ధమైన పట్టుబట్టలు ధరించిన శ్రీకృష్ణమూర్తితో ఏ యువతి రమించునో ఆ యువతి పరిజనుల పరిహాసానికి లోనుకాదు కదా?

7. ఓ చెలీ! అన్నిలోకాల్లో నుండే వారందరిలో పురుషోత్తముడైన శ్రీకృష్ణునితో ఏ కామిని రమించునో అట్టి యువతి వియోగబాధను అనుభవించదు కదా!

8. శ్రీకృష్ణభక్తుడగు జయదేవకవి విరచితమగు ఈ గీతమును ధ్యానించువారి హృదయము నందు శ్రీకృష్ణుడు నివసించుగాక!



# అష్టమ సర్గము - విలక్ష లక్ష్మీపతి

## అష్టపది - 17

### లక్ష్మీపతి రత్నావళి

#### భైరవి రాగము - ఆది తాళము

1. రజని జనిత గురుజాగర రాగకషాయిత మలస నిమేషం
వహతి నయన మనురాగ మివ స్ఫుట ముదిత రసాభినివేశమ్.
(హరి హరి!) ......................................
యాహి మాధవ! యాహి కేశవ! మా వద కైతవవాదం
తా మనుసర సరసీరుహలోచన! యా తవ హరతి విషాదమ్. ధ్రువమ్.

2. కజ్జల మలిన విలోచన చుంబన విరచిత నీలిమరూపం
దశన వసన మరుణం తవ కృష్ణ! తనోతి తనో రనురూపమ్.
(హరి హరి!) యాహి ..................... విషాదమ్. ధ్రు.

3. వపు రనుహరతి తవ స్మర సంగర ఖరనఖర క్షత రేఖం
మరకత శకల కలిత కలధౌతలిపేరివ రతి జయరేఖమ్.
(హరి హరి!) యాహి ..................... విషాదమ్. ధ్రు.

4. చరణ కమల గళదలక్తసిక్త మిదం తవ హృదయ ముదారం
దర్శయతీవ బహి ర్మదనద్రుమ నవ కిసలయ పరివారమ్.
(హరి హరి!) యాహి ..................... విషాదమ్. ధ్రు.

5. దశన పదం భవదధర గతం మమ జనయతి చేతసి ఖేదం
కథయతి కథ మధునాఽపి మయా సహతవ వపు రేత దభేదమ్.
(హరి హరి!) యాహి ..................... విషాదమ్. ధ్రు.

6. బహిరివ మలినతరం తవ కృష్ణ! మనోఽపి భవిష్యతి నూనం
కథ మథ వంచయసే జన మనుగత మసమశర జ్వర దూనమ్.
(హరి హరి!) యాహి ..................... విషాదమ్. ధ్రు.

7. భ్రమతి భవా నబలా కబళాయ వనేషు కి మత్ర విచిత్రం
ప్రథయతి పూతనికైవ వధూవధ నిర్దయ బాలచరిత్రమ్.
(హరి హరి!) యాహి ..................... విషాదమ్. ధ్రు.

8. శ్రీజయదేవ భణిత రతి వంచిత ఖండిత యువతి విలాపం
శృణుత సుధామధురం విబుధా విబుధాలయతోఽపి దురాపమ్.
(హరి హరి!) యాహి ............... ............... విషాదమ్. ధ్రు.

#### తాత్పర్యము

1. ఓ కేశవా! కేశవా! పోపొమ్ము, మాయమాట లాడకు, నీ విషాదాన్ని పోగొట్టే ఆ యువతి వద్దకే పొమ్ము. రాత్రంతా నిద్ర లేనందున యెఱ్ఱబడి శృంగార రసమునందు రసావేశముగల నీ కళ్లవలన యేదో యొక యువతితో గడిపినట్లు తెలియుచున్నది.

2. ఓ కృష్ణా! కాటుకచే మలినమయిన ఆ యువతి కన్నులను ముద్దులాడుటవల్ల నల్లబడిన నీ యెఱ్ఱని యధరము నీ నల్లని శరీరానికి సరిపోయింది. అని కృష్ణునితో ఈర్ష్యగా రాధ అంటున్నది.

3. ఓ కృష్ణా! నీ శరీరము మదన కదనమందు నఖక్షతములచే నొప్పుచు మరకత శకలముమీద బంగారుతో చెక్కబడిన రతి సంగరమున సంపాదించిన జయలేఖవలె ప్రకాశిస్తున్నది.

4. ఓ కృష్ణా! విశాలమగు నీ వక్షస్థలము ఇతర యువతి పాదములవలన అంటిన లత్తుకతో తడిసి మన్మథ వృక్షపు చిగురుటాకులవలె కనబడుతున్నది.

5. ఓ కృష్ణా! నీ పెదవియందలి దంతక్షతము నాకు బాధ కలిగిస్తున్నది. ఈ వియోగ సమయమ్ములో సైతం మన శరీరాలు ఏ భేదం లేకుండా వున్నాయి. ఇది యెట్లో కదా?

6. ఓ కృష్ణా! నీ మనస్సు నీ శరీరంవలె యెంతో మలినమయినది. ఎట్లనగా మన్మథ జ్వరముతో పరితపించుచున్న వారిని వంచన చేస్తున్నావు గాబట్టి.

7. ఓ కృష్ణా! నీవు అడవిలో అబలలను కబళించడానికి తిరుగుతున్నావుగాని వేరు కాదు, ఇందుకు సందేహం లేదు. నీవు బాల్యంలోనే పూతనను చంపిన నిర్దయుడవని నీ చరిత్ర చెబుతున్నది.

8. ఓ విద్వాంసులారా! అమృతమువలె మధురమై, స్వర్గములోను అలభ్యమైన శ్రీ జయదేవకవి వర్ణితమగు రతివంచితురాలైన ఖండితా నాయిక విలాపమును వినుడు!



# నవమ సర్గము - ముగ్ధ ముకుందము

## అష్టపది - 18

### అమంద ముకుందము

#### ఘూర్జరీ రాగము - యతి తాళము

1. హరి రభిసరతి వహతి మధుపవనే
కి మపర మధిక సుఖం సఖి! భవనే?
మాధవే మాకురు మానిని! మాన మయే. ధ్రువమ్.

2. తాళ ఫలాదపి గురుమతి సరసం
కిము విఫలీకురుషే కుచకలశమ్?
మాధవే ...................... మాన మయే. ధ్రు.

3. కతి న కథిత మిద మనుపద మచిరం
మా పరిహర హరి మతిశయ రుచిరమ్.
మాధవే ...................... మాన మయే. ధ్రు.

4. కిమితి విషీదసి రోదిషి వికలా
విహసతి యువతి సభా తవ సకలా.
మాధవే ...................... మాన మయే. ధ్రు.

5. మృదు నళినీదళ శీతల శయనే
హరి మవలోకయ సఫలయ నయనే.
మాధవే ...................... మాన మయే. ధ్రు.

6. జనయసి మనసి కి మితి గురుఖేదం
శృణు మమ వచన మనీహిత భేదమ్.
మాధవే ...................... మాన మయే. ధ్రు.

7. హరి రుపయాతు వదతు బహు మధురం
కిమితి కరోషి హృదయ మతి విధురమ్ ?
మాధవే ...................... మాన మయే. ధ్రు.

8. శ్రీ జయదేవ భణిత మతిలలితం
సుఖయతు రసికజనం హరి చరితమ్.
మాధవే ...................... మాన మయే. ధ్రు.

#### తాత్పర్యము

1. ఓ మానవతీ! శ్రీకృష్ణుని ఊరకే కోపించకు, అతడు మెల్లని వసంత వాయువు వీచుచుండగా, నీ సంకేత స్థానమునకు వస్తున్నాడు. నీకు ఇంటిలో ఇంతకన్నా అధిక సుఖం ఏమి వుంటుంది?

2. ఓ మానినీ! తాటిపండ్లకన్నా పెద్దవియు, రసవంతములైనవియు నగు నీ స్తనముల నెందుకు నిరర్థకం గావిస్తావు?

3. ఓ మానినీ! మనస్సు నాకర్షించు గోపాలుని విడనాడకుము. ఈ మాట మున్నెన్ని సార్లో చెప్పియున్నాను, దానిని మరువకుము.

4. ఓ మానినీ! ఎందుకు బాధపడతావు. యెందు కేడుస్తావు. నిన్నుచూచి చెలికత్తెలందరూ పరిహాసం చేస్తారు.

5. ఓ మానినీ! నీటిచుక్కలతో గూడిన చల్లని తామరాకుల శయ్యపై పరుండిన శ్రీకృష్ణుని సేవింపుము. నీ కనులను సఫలంచేసుకో

6. ఓ మానినీ! మదిలో అంత వ్యధ నెందుకు పొందుతావు? నేను అరమరికలు లేకుండా చెప్పే మాటలు వినుము.

7. ఓ మానినీ! శ్రీకృష్ణుడు నీ దగ్గరకు రాగలడు. నీతో మధురమైన పలుకులు పలుకుతాడు. ఏల బాధ నొందెదవు?

8. శ్రీ జయదేవకవి విరచితమగు అతి మనోహరమైన యీ కృష్ణ చరిత్రము రసిక జనులకు సుఖము కలిగించు గాక!



# దశమ సర్గము - చతుర చతుర్భుజము

## అష్టపది - 19

### చతుర చతుర్భుజ రాగరాజి చంద్రోద్యోతము

#### దేశవరాళి రాగము - మధ్యమాది తాళము

1. వదసి యది కించిదపి దంతరుచి కౌముదీ
హరతి దర తిమిర మతి ఘోరమ్,
స్ఫురదధర శీధవే తవ వదన చంద్రమా
రోచయతు లోచన చకోరమ్.
ప్రియే! చారుశీలే! ప్రియే! చారుశీలే!
ముంచ మయి మాన మనిదానం
సపది మదనానలో దహతి మమ మానసమ్.
దేహి ముఖకమల మధుపానమ్. ధ్రువమ్.

2. సత్యమే వాసి యది సుదతి! మయికోపినీ
దేహి ఖర నఖర శరఘాతమ్,
ఘటయ భుజ బంధనం జనయ రదఖండనం
యేన వా భవతి సుఖజాతమ్.
ప్రియే! .................... మధు పానమ్. ధ్రు.

3. త్వమసి మమ భూషణం త్వమసి మమజీవనం
త్వమసి మమ భవజలధి రత్నమ్,
భవతు భవతీహ మయి సతత మనురోధిని
తత్ర మమ హృదయ మతి యత్నమ్.
ప్రియే! .................... మధుపానమ్. ధ్రు.

4. నీల నళినాభమపి తన్వి! తవ లోచనం
ధారయతి కోకనద రూపమ్,
కుసుమ శరబాణ భావేన యది రంజయసి
కృష్ణ మిద మేత దనురూపమ్.
ప్రియే ........................ మధుపానమ్. ధ్రు.

#### తాత్పర్యము

1. ఓ చారుశీలవగు ప్రియురాలా! నాపై నిష్కారణముగ ఆగ్రహింపకుము. ఇప్పుడు మన్మథాగ్ని నామనస్సును దహిస్తున్నది. నీ ముఖకమలంలోని తేనెను పానంచేయడానికి అనుమతి యిమ్ము. నీవు నాతో మాట్లాడితే నీ దంతముల కాంతియనెడు వెన్నెలతో నాలోని భయం అనే చీకటి తొలగిపోతుంది. నీ ముఖచంద్రబింబము నా నయన చకోరములకు నీ యధరామృత పానాన్ని అందిచ్చి తృప్తిపరచు.

2. ఓ రాధా! నీకు నాపై ఆగ్రహమైతే నీ వాడి గోళ్ళనే బాణాలతో నన్ను బాధించుము. నీ బాహువులతో నన్ను బంధింపుము. ఇంకా కావాలంటే నీ దంతాలతో కొఱుకుము. కాక, నీ మనస్సుకు తోచిన శిక్ష విధింపుము.

3. ఓ రాధా! నీవే నాకు భూషణము. నీవే నాకు జీవనము. నీవే నా భవసాగర మాణిక్యానివి. ఇదుగో నీకు నమస్కరిస్తున్నాను. నన్ను ప్రేమతో అనుసరించు, నా హృదయము అందుకే ప్రయత్నిస్తున్నది.

4. ఓ తన్వీ! నల్లకలువలవంటి కాంతి గలవయ్యును, నీ కన్నులు ఎఱ్ఱకలువలవలె సుందరముగా కనిపిస్తున్నాయి. నల్లనైన నన్ను ఎఱ్ఱనైన మన్మథ శరముల లాంటి చూపులు నన్నెఱ్ఱగా చేస్తే నే నింకను అందంగా కనిపిస్తాను.

5. స్ఫురతు కుచ కుంభయో రుపరి మణిమంజరీ
రంజయతు తవ హృదయ దేశమ్,
రసతు రశనాఽపి తవ ఘన జఘన మండలే
ఘోషయతు మన్మథనిదేశమ్.
ప్రియే! ...................... మధుపానమ్. ధ్రు.

6. స్థలకమల గంజనం మమ హృదయ రంజనం
జనిత రతిరంగ పరభాగమ్,
భణ మసృణ వాణి! కరవాణి చరణద్వయం
సరస సదలక్తక సరాగమ్.
ప్రియే! ...................... మధుపానమ్. ధ్రు.

7. స్మర గరళ ఖండనం మమ శిరసి మండనం
ధేహి పదపల్లవ ముదారమ్,
జ్వలతి మయి దారుణో మదన కదనానలో
హరతు తదుపాహిత వికారమ్.
ప్రియే! ...................... మధుపానమ్. ధ్రు.

8. ఇతి చటుల చాటు పటు చారు మురవైరిణో
రాధికా మధి వచనజాతమ్,
జయతి జయదేవ కవి భారతీ భూషితం
మానినీజన జనిత శాతమ్.
ప్రియే! ...................... మధుపానమ్. ధ్రు.

5. ఓ ప్రియురాలా! నీ కుచకుంభములమీద రత్నహారములు ప్రకాశించు గాక! అవి నీ హృదయమును రంజింపజేయు గాక! నీ జఘనప్రదేశమందు వడ్డాణము గలగల మ్రోగి మన్మథుని యాజ్ఞను ప్రకటించు గాక!

6. ఓ మధుర భాషిణీ! మెట్టతామరపూలను తిరస్కరించు సౌందర్యము కలిగి నాహృదయమును రంజింపజేయునవి, రతిరంగమందు ప్రకాశించునవి యగు నీ రెండు పాదములకు ఎఱ్ఱనైన లత్తుక పూస్తాను.

7. ఓ ప్రియురాలా! మదన విషమును విఱుచునదియై మిగుల సుందరమగు నీ పద పల్లవాన్ని నా తలపై నుంచుము. ఇప్పుడు మన్మథతాపమనెడి అగ్నిచే కలిగిన వికారములను నీ చరణ పల్లవములు పోగొట్టును గాక!

8. ఇట్లు మధురముగా, సుందరముగా, రాధతో శ్రీకృష్ణుడు పలికినట్లు శ్రీజయదేవకవి రచించిన ప్రియగీతములు యువతుల హృదయాలకు మిగుల ఆనందమును కలుగజేయును గాక!



# ఏకాదశ సర్గము - సానంద దామోదరము

## అష్టపది - 20

### శ్రీహరి తాళరాజి జలధర విలసితము

#### మోహన రాగము - ఆది తాళము

1. విరచిత చాటు వచన రచనం చరణే రచిత ప్రణిపాతం
సంప్రతి మంజుల వంజుళ సీమని కేళిశయన మనుయాతమ్.
ముగ్ధే! మధుమథనం అనుగత మనుసర రాధే! ధ్రువమ్.

2. ఘన జఘన స్తన భారభరే దర మంథర చరణ విహారం
ముఖరిత మణి మంజీర ముపైహి విధేహి మరాళ నికారమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

3. శృణు రమణీయతరం తరుణీ జన మోహన మధురిపురావం
కుసుమశరాసన శాసన వందిని పికనికరే భజ భావమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

4. అనిల తరళ కిసలయ నికరేణ కరేణ లతానికురుంబం
ప్రేరణమివ కరభోరు! కరోతి గతిం ప్రతిముంచ విలంబమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

5. స్ఫురిత మనంగ తరంగవశాదివ సూచిత హరి పరిరంభం
పృచ్ఛ మనోహర హార విమల జలధార మముం కుచకుంభమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

6. అధిగత మఖిల సఖీభి రిదం తవ వపురపి రతిరణ సజ్జం
చండి! రణిత రశనారవ డిండిమ మభిసర సరస మలజ్జమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

7. స్మరశర సుభగ నఖేన సఖీ మవలంబ్య కరేణ సలీలం
చల వలయక్వణితై రవబోధయ హరిమపి నిగదితశీలమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

8. శ్రీజయదేవ భణిత మధరీకృత హార ముదాసిత వామం
హరి వినిహిత మనసా మధితిష్ఠతు కంఠతటీ మవిరామమ్.
ముగ్ధే! .......................... రాధే! ధ్రు.

#### తాత్పర్యము

1. ఓ రాధా! అభిసార సమయమును తెలియనిదానా! మధుర వాక్యములు పలుకువాడు, నీ కాళ్లకు మ్రొక్కువాడు అయిన శ్రీకృష్ణుడు ఇప్పుడు కమనీయమైన ప్రబ్బలిచెట్ల పొదరింటిలో శయ్యపై పరుండినాడు. వేగముగా అతని సమీపమునకు పొమ్ము!

2. గొప్ప చనులు, పిరుదులు గలదానా! రతనాల అందెలు గల్లు ఘల్లున మ్రోయుచుండగా శ్రీకృష్ణుని శయ్యను చేరుము.

3. ఓ రాధా! తరుణీమణులకు మోహావేశమును కలిగించే శ్రావ్యమైన తుమ్మెదల శబ్దమును వినుము! మన్మథాజ్ఞా వర్తులైన కోకిలా స్తుతుల నాలకించుము.

4. కరభములతో సామ్యముగల ఊరువులు గలదానా! తీగల మొత్తములు గాలికి కదలుతూ, చిగురాకుల గుంపులనెడి చేతులతో నిన్ను కృష్ణుని కడకు పొమ్మని ప్రేరేపణ చేస్తున్నాయి.

5. ఓ రాధా! మన్మథ వీచికల తాకిడివల్ల చలిస్తూవున్న నీ కుచకుంభములు హారాలనే నీటిధారలు తొనకుచుండగా, నీకు శ్రీకృష్ణునియొక్క ఆలింగన సౌఖ్యము కలుగుతుందని సూచిస్తున్నాయి. నా మాట సత్యమో? అసత్యమో? నీ కుచకుంభములనే అడిగి తెలుసుకో.

6. ఓ రాధా! నీ శరీరము శ్రీకృష్ణునితో రతి యుద్ధమునకు సన్నద్ధమైనట్లుగా నీ యలంకరణాల వలన నీ చెలికత్తెలకు తెలిసిపోయింది. కాబట్టి నీకు సంశయమేల? కోపమేల? బంగారు గజ్జెల యొడ్డాణమనెడు డిండిమ వాద్యమును మ్రోగించుచు సరసముగా స్వామిచెంతకు పొమ్ము.

7. ఓ రాధా! మదనుని బాణములవలె సుందరమైన గోళ్లు గల నీ చేతితో సఖిని ఊతగా గొని విలాసంగా స్వామి దగ్గరకు చేరుకో. నీ గాజుల చప్పుడుతో నీ రాక స్వామికి తెలియచేయుము.

8. ఓ వైష్ణవులారా! ఏమియూ వక్రత్వములేక ముత్యాలు కూర్చినట్లు కూర్చబడిన శ్రీజయదేవ కృత గీతము శ్రీకృష్ణ భక్తుల కంఠ ప్రదేశమునందు ఎల్లప్పుడు ప్రకాశించుచుండును గాక!



# అష్టపది - 21

## సానంద దామోదర ప్రేమ ద్రుమ పల్లవము

### బంగాళవరాళి రాగము - రూపక తాళము

1. మంజుతర కుంజతల కేళిసదనే
ఇహ విలస రతిరభస హసితవదనే.
ప్రవిశ రాధే! మాధవ సమీప మిహ
(కురు మురారే! మంగళశతాని). ధ్రువమ్.

2. నవభవ దశోకదళ శయనసారే
ఇహ విలస కుచకలశ తరళహారే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

3. కుసుమచయ రచిత శుచి వాసగేహే
ఇహ విలస కుసుమసుకుమార దేహే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

4. చల మలయ వన పవన సురభి శీతే
ఇహ విలస మదన శర నికరభీతే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

5. వితత బహువల్లి నవపల్లవ ఘనే
ఇహ విలస పీనకుచ కుంభ జఘనే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

6. మధు ముదిత మధుపకుల కలిత రావే
ఇహ విలస కుసుమశర సరస భావే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

7. మధురతరళ పిక నికర నినద ముఖరే
ఇహ విలస దశన రుచి రుచిర శిఖరే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

8. విహిత పద్మావతీ సుఖ సమాజే
భణతి జయదేవకవిరాజరాజే.
ప్రవిశ ........................... మంగళ శతాని. ధ్రు.

### తాత్పర్యము

1. సంభోగోత్సవముతో నవ్వుమోము గలదానా! రాధా! యీ పొదరింటిలో నున్న శ్రీకృష్ణుని సమీపమునకు పొమ్ము. మనోహరమైన పొదరిల్లనెడి క్రీడాగృహమునం దతనితో విలాసములను అనుభవింపుము.

2. బంగరు కుండలవంటి స్తనాలపై కదలుచున్న రత్నహారాలు గల రాధా! అశోక పుష్పదళముల పాన్పుతో ఎంతో మనోహరమైన పొదరింటిలో శ్రీకృష్ణునితో విలాసములను అనుభవింపుము.

3. పుష్పమువలె సుకుమారమైన శరీరము గల రాధా! అనేక పుష్పములచే రచింపబడి మిక్కిలి పరిశుద్ధమగు పడకటిల్లు గల యీ పొదరింటిలో శ్రీకృష్ణునితో విహరింపుము.

4. ఓ రాధా! లలితముగా వీస్తున్న మలయసమీరముతో సువాసనలు గల చల్లనైన యీ పొదరింటిలో శ్రీకృష్ణునితో విహరింపుము.

5. మిక్కలి బరువై బలసియున్న స్తనములు, పిరుదులు గల రాధా! అనేక తీగలచేతను క్రొత్త చిగురు టాకులచేతను గుబురుకొనియున్న పొదరింటియందు శ్రీహరితో విలసిల్లుము.

6. కామసంబంధమగు శృంగారరసముతో గూడిన భావముగల రాధా! పూదేనియల గ్రోలి ఝుమ్మని ఝుంకారములు చేయు తుమ్మెదలచే ప్రకాశించు నీ పొదరింట శ్రీకృష్ణునితో బాగా రమింపుము.

7. కాంతివంతమగు పలుమొనలుగల రాధా! వసంత ఋతువునందు చిగురుటాకులు బాగా మెక్కి కూయుచున్న కోయిలధ్వనులతో మారుమ్రోగుచున్న యీ పొదరింట శ్రీకృష్ణునితో విలసిల్లుము.

8. ఓ రాధా! జయదేవకవి పద్మావతితో గూడుకొని అత్యంతానందముతో శ్రీకృష్ణునిపై గీతములు పాడుతూ వుండగా నీవు ఈ పొదరింటిలో ప్రవేశించి స్వామిని సమీపింపుము.



# అష్టపది - 22

## సానంద గోవింద రాగశ్రేణి కుసుమాభరణము

### మాళవ రాగము - ఆది తాళము

1. రాధా వదన విలోకన వికసిత వివిధ వికార విభంగం
జలనిధి మివ విధుమండల దర్శన తరళిత తుంగతరంగమ్.
హరి మేకరసం చిర మభిలషిత విలాసం
సా దదర్శ గురుహర్ష వశంవద వదన మనంగ నివాసమ్.
ధ్రువమ్.

2. హార మమలతర తార మురసి దధతం పరిరభ్య విదూరం
స్ఫుటతర ఫేనకదంబ కరంబితమివ యమునాజలపూరమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

3. శ్యామల మృదుల కళేబర మండల మధిగత గౌర దుకూలం
నీలనళినమివ పీతపరాగ పటలభర వలయిత మూలమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

4. తరళ దృగంచల చలన మనోహర వదన జనిత రతిరాగం
స్ఫుటకమలోదర ఖేలిత ఖంజనయుగమివ శరది తటాకమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

5. వదన కమల పరిశీలన మిళిత మిహిరసమ కుండలశోభం
స్మితరుచి రుచిర సముల్లసితాధర పల్లవ కృత రతిలోభమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

6. శశికిరణ చ్ఛురితోదర జలధర సుందర సకుసుమ కేశం
తిమిరోదిత విధుమండల నిర్మల మలయజతిలక నివేశమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

7. విపుల పులకభర దంతురితం రతికేళికలాభి రధీరం
మణిగణ కిరణసమూహ సముజ్జ్వల భూషణ సుభగ శరీరమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

8. శ్రీ జయదేవ భణిత విభవ ద్విగుణీకృత భూషణభారం
ప్రణమత హృది వినిధాయ హరిం రుచిరం సుకృతోదయసారమ్.
హరి మేకరసం ...................... నివాసమ్. ధ్రు.

### తాత్పర్యము

1. చంద్రుని చూచి ఉప్పొంగిపోయే సముద్రమువలె రాధ ముఖావలోకనం చేయగానే మనసులో అనేకోహలు ఉద్భవించినవాడును, రాధయందు అనురాగం కలవాడును, ఎంతో కాలమునుండి ఆమెకలయికను కోరినవాడును, ఎంతో మోదముతో ప్రకాశిస్తున్న ముఖపద్మము కలవాడును, మన్మథునికి నివాసమైన వాడును అయిన శ్రీకృష్ణుని రాధ చూచెను.

2. శ్రీకృష్ణుడు రాధను ఆలింగనంచేసుకున్నాడు. ఆమె కంఠమందున్న స్వచ్ఛమగు ముత్యాలహారము కృష్ణుని వక్షస్థలమందు ప్రకాశిస్తున్నది. అప్పుడు గోవిందుడు నురుగులతో మెరిసే యమునానదిలా ప్రకాశించాడు.

3. నల్లని దివ్యశరీరమందు గౌరవర్ణము గల పట్టుదుకూలమును వేసికొనినవాడగుటవలన పచ్చని పుప్పొడి దుమారముచే వ్యాప్తమగు నల్లకలువవలె నున్న శ్రీకృష్ణుని రాధాదేవి సేవించెను.

4. ఆ రాధ చంచలమగు కనుకొనలకదలికచే అందమైన ముఖముచే రతిక్రీడలందు కోర్కెగల శ్రీకృష్ణుడు శరత్కాలమందు చక్కగా వికసించిన కమలముల మధ్యకాటుక పిట్టల జంటలు విహరించుచుండు చెఱువువలె ప్రకాశించుచున్న శ్రీకృష్ణుని రాధ చూచెను.

5. రాధయొక్క ముఖకమలాన్ని పరిశీలించడానికి వచ్చిన సూర్యుడా అన్నట్లు ప్రకాశించే కర్ణ కుండలాలు గలవాడును, స్మితవదనుడై ఆనందంగా ఉన్న అధరోష్ఠంతో సంగమాభిలాష కనుగొనజేయువాడైన కృష్ణుని రాధ చూచెను.

6. నల్లని కేశములలో తెల్లని పువ్వులుగల కృష్ణుడు మధ్యను వెన్నెల గల నల్లని మేఘమువలె వున్నాడు. చీకటిలో చంద్రుడుదయించిన గతి తెల్లని గంధపు చుక్క బొట్టుగలవాడగు కృష్ణుని రాధ సేవించినది.

7. దేహమెల్ల గగుర్పాటులచే మిట్టపల్లములుగా చేయువాడును, రతికేళి విలాసములచేత చంచలుడైనవాడును, మణి భూషణ కాంతులచేత సుందరమైనవాడును నగు శ్రీకృష్ణుని రాధ చూచెను.

8. ఓ వైష్ణవులారా! తన కల్యాణ గుణములచేత నెంతయు నలంకరింపబడినవాడయ్యును, శ్రీజయదేవకవి ప్రణీతములైన వర్ణనాలంకారయుక్తములగు గీత విశేషములచే నినుమడిగా నలంకరింపబడినవాడు, పుణ్యము గలుగుటకు కారణభూతుడు నైన శ్రీకృష్ణుని సర్వదా [illegible]




అష్టపది - 22

# ద్వాదశ సర్గము - సుప్రీత పీతాంబరము

## అష్టపది - 23

### మధురిపు విద్యాధర లీలము

#### విభాస రాగము - ఆది తాళము

1. కిసలయ శయన తలే కురు కామిని! చరణ నళిన వినివేశం
తవ పద పల్లవ వైరి పరాభవ మిద మనుభవతు సువేశమ్.
క్షణ మధునా నారాయణ మనుగత మనుసర మాం రాధే. ధ్రువమ్.

2. కరకమలేన కరోమి చరణ మహ మాగమితాऽసి విదూరం
క్షణ ముపకురు శయనోపరి మామివ నూపుర మనుగతి శూరమ్.
క్షణ మధునా .................. రాధే! ధ్రు.

3. వదనసుధా నిధి గళిత మమృతమివ రచయ వచన మనుకూలం
విరహ మివాపనయామి పయోధర రోధక మురసి దుకూలమ్.
క్షణ మధునా .................. రాధే! ధ్రు.

4. ప్రియ పరిరంభణ రభస వలితమివ పులకిత మతిదురవాపం
మదురసి కుచకలశం వినివేశయ శోషయ మనసిజతాపమ్.
క్షణ మధునా .................. రాధే! ధ్రు.

5. అధర సుధారస ముపనయ భామిని! జీవయ మృతమివ దాసం
త్వయి వినిహిత మనసం విరహానల దగ్ధవపుష మవిలాసమ్.
క్షణ మధునా ......................... రాధే! ధ్రు.

6. శశిముఖి! ముఖరయ మణిరశనాగుణ మనుగుణ కంఠ నినాదం
శ్రుతియుగళే పికరుత వికలే మమ శమయ చిరాదవసాదమ్.
క్షణ మధునా .................. రాధే! ధ్రు.

7. మా మతి విఫలరుషా వికలీకృత మవలోకితు మధునేదం
మీలతి లజ్జితమివ నయనం తవ విరమ విసృజ రతి ఖేదమ్.
క్షణ మధునా .................. రాధే! ధ్రు.

8. శ్రీజయదేవ భణిత మిద మనుపదనిగదిత మధురిపు మోదం
జనయతు రసిక జనేషు మనోరమ రతి రసభావ వినోదమ్.
క్షణ మధునా .................. రాధే! ధ్రు.

#### తాత్పర్యము

1. ఓ రాధా! ఈ చిగురుటాకుల పాన్పుపై నీ పాదకమలముల నుంచుము. నీ పాదపల్లవములు తమ శత్రువగు ఈ చిగురు పాన్పుయొక్క గర్వమును అణచివేయును. నీ కనుకూలుడనగు నారాయణుని నన్ను నారీసహితుని చేయుము.

2. ఓ రాధా! నాకోసమై యెంతో దూరమునుండి వచ్చినందున నీ పాదాలు చాలా శ్రమించివుంటాయి. ఈ పూలపాన్పుపై వుంచుము. శ్రమ తీరునటుల మెల్లగా నొత్తెదను. ఎల్లప్పుడు నా వలె నిన్నే అనుసరించియుండు నీ కాలి అందెలు పాన్పుపై నుంచుము.

3. ఓ రాధా! చంద్రుని అమృత కిరణాలను తలపింపజేయు మధురములగు నీ మాటలచే ఆనందము కలుగజేయుము. నీ స్తనములపై ఆచ్ఛాదించియున్న దుకూలమును తీసివేయుము.

4. ఓ రాధా! మనసులో మదనోత్సాహముతో గగుర్పాటు జెందుచున్న నీ స్తనద్వయమును నా వక్షమున జేర్చి నా మదనార్తిని తీర్చుము.

5. ఓ రాధా! నీ యెడబాటుచే చచ్చినవానివలె నున్న యీ కృష్ణుని నీ మృదువైన అధరామృతము నిచ్చి బ్రతికించుము.

6. ఓ రాధా! చాలా కాలమునుండి కోకిల కూజితాలు విని విసిగిన నా చెవులకు నీ మొలనూలి రవములు లయవేయుచుండగా నొప్పారు నీ మృదువైన పలుకులతో నా కానందమును చేకూర్చుము.

7. ఓ రాధా! నన్ను వ్యర్థముగా దూషించుటవలన ఇప్పుడు నీ కనులు సిగ్గుపడుతున్నవి కాబోలును. ఏల మూసుకొనెదవు? ఈ శ్రీకృష్ణుడు నీదాసుడు. నా ప్రక్క జేరుము.

8. ప్రతి పదమునందును శ్రీకృష్ణుని సంతోషరస ముప్పొంగునట్లు శ్రీజయదేవకవిచే రచింపబడిన యీ గీతము రసిక జనులకు సంభోగరసభావ సంబంధమగు వినోదమును కలిగించు గాక!



# అష్టపది - 24

## సుప్రీత పీతాంబర తాళశ్రేణి

### రామక్రియా రాగము - చాపు తాళము

1. కురు యదునందన! చందన శిశిరతరేణ కరేణ పయోధరే
మృగమద పత్రక మత్ర మనోభవ మంగళ కలశ సహోదరే.
నిజగాద సా యదునందనే క్రీడతి హృదయానందనే. ధ్రువమ్.

2. అళికుల గంజన మంజనకం రతినాయక సాయక మోచనే
త్వదధర చుంబన లంబిత కజ్జల ముజ్జ్వలయ ప్రియ! లోచనే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

3. నయన కురంగ తరంగ వికాస నిరాసకరే శ్రుతిమండలే
మనసిజపాశ విలాసధరే శుభవేశ! నివేశయ కుండలే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

4. భ్రమరచయం రచయంత ముపరి రుచిరం సుచిరం మమ సమ్ముఖే
జితకమలే విమలే పరికర్మయ నర్మజనక మలకం ముఖే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

5. మృగమద రస వలితం లలితం కురు తిలక మళిక రజనీకరే
విహిత కళంకకళం కమలానన! విశ్రమిత శ్రమ శీకరే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

6. మమ రుచిరే చికురే కురు మానద! మనసిజధ్వజ చామరే
రతి లులితే లలితే కుసుమాని శిఖండి శిఖండక డామరే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

7. సరసఘనే జఘనే మమ శంబరదారణ వారణ కందరే
మణిరశనా వసనాభరణాని శుభాశయ! వాసయ సుందరే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

8. శ్రీజయదేవ వచసి రుచిరే హృదయం సదయం కురు మండనే
హరిచరణస్మరణామృత నిర్మిత కలి కలుష జ్వర ఖండనే.
నిజగాద ................................ నందనే. ధ్రు.

### తాత్పర్యము

1. మదనకదనమున తాను అలసియున్ననూ శ్రీకృష్ణుని సంప్రీతిని తెలిసికొనినదై రాధ యిట్లు పలికినది : ఓ కృష్ణా! చందనమువలె చల్లనైన నీ హస్తముచే మన్మథుని మంగళకలశమును పోలిన నా స్తనమునందు కస్తూరితో మకరాది పత్రరేఖలను వ్రాయుము.

2. ఓ కృష్ణా! మన్మథబాణములను ప్రయోగించుచున్న నా నేత్రములను నీవు ముద్దాడుటవలన కాటుక చెదరినది. కావున మరల నా కనులకు నల్లని కాటుక పెట్టుము.

3. ఓ కృష్ణా! నేత్రములనెడు లేళ్లు పారిపోకుండ రెండు ప్రక్కల మన్మథుని పగ్గములవలె నున్న నా చెవులందు ఈ కర్ణ భూషణములను పెట్టుము.

4. ఓ కృష్ణా! తామర పుష్పమువలె నిర్మలమగు నాముఖమునందు ప్రకాశించు ముంగురులను దువ్వుము.

5. ఓ కృష్ణా! రత్యనంతరమున చెమట బిందువులచే చెఱిగిన కస్తూరీ తిలకమును దిద్దుము.

6. ఓ కృష్ణా! మానవతుల అనురాగములను హరించు మాధవా! నా కేశపాశాన్ని ముడివేసి పుష్పములచే నలంకరింపుము.

7. ఓ కృష్ణా! మిక్కిలి సరసమై, యందమై మన్మథుడను మదపుటేనుగు సంచరించు కొండచఱియవలె నున్న నా జఘనమునందు రతనాల మొలనూలు, వస్త్రము మున్నగువాని నలంకరింపుము.

8. ఓ కృష్ణా! సరసజన హృదయామోదకమై, శృంగారరస భూయిష్ఠమై, హరిచరణ ధ్యానామృతముచే కలికలుషములనెడి జ్వరమును పోగొట్టెడి శ్రీజయదేవుని గీతములను దయతో స్వీకరింపుము.



"కురుయదునందన! చందన శిశిరతరేణ కరేణ పయోధరే
మృగమదపత్రక మత్ర మనోభవ మంగళ కలశ సహోదరే.
నిజగాద సా యదునందనే క్రీడతి హృదయానందనే. ధ్రువమ్."



"అళికుల గంజన మంజనకం రతి నాయక సాయక మోచనే
త్వదధర చుంబన లంబిత కజ్జల ఉజ్జ్వలయ ప్రియ! లోచనే.
నిజగాద ...................................... నందనే."



"నయనకురంగ తరంగ వికాస నిరాసకరే శ్రుతి మండలే
మనసిజ పాశ విలాసధరే శుభవేశ! నివేశయ కుండలే.
నిజగాద ........................ నందనే."



"భ్రమరచయం రచయంత ముపరి రుచిరం సుచిరం మమ సమ్ముఖే
జితకమలే విమలే పరికర్మయ నర్మజనక మలకం ముఖే.
నిజగాడ ........................................ నందనే."

T.T.D. RELIGIOUS PUBLICATIONS SERIES NO. : 582

వెల రూ. 50/-



"అష్టపదులు"గా ఆంధ్రావనిలో అత్యధిక ప్రశస్తిపొందిన గ్రంథం గీతగోవిందం. కర్త జయదేవుడు "పద్మావతీ చరణచారణ చక్రవర్తి"గా ప్రసిద్ధుడు. 'ఇలాంటి కవితామృతం స్వర్గంలో కూడా లభించదు' - అని ఈ కవిరాజు అనుశాసించాడు!

'పదకవితా పితామహుడు' మొదలుకొని 'హరికథా పితామహుని' వరకు విలసిల్లిన వాగ్గేయకారులు - అందరికీ మధురభక్తి భావనలో స్ఫూర్తిని ప్రసాదించిన సుందరకృతి ఇది!

సంగీతం, సాహిత్యం, అభినయం - ఇత్యాది కళారంగంలో ఈ కావ్యానికి గల స్థానం విశిష్టమైనది.

నిత్యనూతనమైన ఈ సంగీతరూపకానికి చిత్రాలను సమకూర్చిన మురళీకృష్ణారావుగారు వృత్తిచేత వైద్యులయినా, ప్రవృత్తిచేత చిత్రకారులు, శ్రీకృష్ణోపాసకులు. వివిధ పత్రికలు, విద్యాలయాలు, కళాసంస్థలు వీరి చిత్రకళా కౌశలాన్ని గుర్తించి, ప్రశంసలతో, బహుమతులతో, బిరుదాలతో సంభావించాయి. విశేషించి, వీరి నైపుణ్యం ఆధ్యాత్మిక గురుదేవులైన 'శ్రీశ్రీశ్రీ' చిన్న నారాయణ రామానుజ జీయరుస్వామివారి ఆశీరభినందనకు నోచుకొన్నది!

హరిస్మరణ కుతూహలురైన ఆస్తికజనావళి ఈ "జయదేవకవిభారతి"ని ఆప్యాయముగా ఆరాధింతురుగాక!

PUBLISHED BY SRI K.V. RAMANACHARY IAS, EXECUTIVE OFFICER, T.T.DEVASTHANAMS AND PRINTED AT VIJAYAVANI PRINTERS, CHOWDEPALLI ON BEHALF OF T.T.D.